ప్రజాశక్తి
సోమవారం 1 జులై 2024 8 + 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కొనసాగుతున్న నిషేధాజ్ఞలు

బోసిపోయిన బీచ్‌లు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా చీరాల రామాపురం బీచ్ ప్రాంతంలో ఈనెలలో వరుసగా 8 మంది యువకులు మరణించారు. దీంతో బీచ్‌ల వద్దకు పర్యాటకులు రాకుండా పోలీసులు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నారు.

సముద్రంలో సుడులు ఏర్పడడం వల్ల వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, యాత్రీకుల శ్రేయస్సును దష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలకు అనుమతిని నిషేధించినట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ ప్రకటించారు. ప్రతి ఏడాది జూన్‌లో బాపట్ల జిల్లాలోని సముద్రతీర ప్రాంతంలో సముద్రంలో సుడిగుండాలు ఏర్పడుతున్నాయి. ఒడ్డు సమీపం లోనే నీటి గుంతలు ఉండడంతో యాత్రీకులు ప్రమాదాలకు గురై మత్యువాత పడుతున్నారు. రామాపురం బీచ్‌లో వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పలువురు యువకులు మతి చెందారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసులు గత సోమవారం నుంచి బాపట్ల సూర్యలంక, చీరాల వాడరేవు, వేటపాలెం మండలం రామాపురం బీచ్‌లకు ఎవరూ వెళ్లకుండా రహదారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. సముద్రస్నానాలకు వచ్చిన వారిని సైతం పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపుతున్నారు. సముద్రతీరంలో అలల ఉధృతి పరిస్థితిని సమీక్షించి తిరిగి పర్యాటకులకు అనుమతి ఇచ్చేంత వరకూ నిషేధాజ్ఞలు కొనసాగుతాయని పోలీసుఅధికారులు చెబుతున్నారు. సాధారణంగా బీచ్‌లకు శని, ఆదివారాల్లో పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. పోలీసుల నిషేధాజ్ఞల కారణంగా ▶ 2లో

పర్యాటకులు లేక వెలవెల బోతున్న సూర్య లంక బీచ్

ఈ రోజే.. ఈ పూటే..

- వృద్ధులకు రూ.7వేలు అందజేత
- కొత్త ప్రభుత్వం తొలి సంక్షేమ లబ్ధి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

కూటమి కొత్త ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రారంభమైంది. ఇచ్చిన హామీల్లో భాగంగా వృద్ధులకు రూ.4వేల పింఛను సోమవారం అందజేయనున్నారు. ఏప్రిల్ నుంచి మూడు నెలలకు వెయ్యి లెక్కన కలిపి మొత్తం రూ.7వేలు వృద్ధుల ఇంటికి వెళ్లి ఇవ్వనున్నారు. సచివాలయ సిబ్బంది ఈ నగదు అందజేయనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కేటాయించింది. ఆ నగదు సిబ్బంది వద్ద ఉంచారు. సోమవారం లాంఛనంగా అందజేస్తారు. జిల్లాలో 2.91లక్షల మంది లబ్దిదారులకు రూ.199.07 కోట్లు కేటాయించారు.రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరభ్‌కుమార్ వీటిపై కలెక్టర్లతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. మంత్రి డోలా వీరాంజనేయస్వామి కూడా అధికారులతో చర్చించారు. ఇంటికి వెళ్లివృద్ధులకు పింఛను సొమ్ము ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. చ వృద్ధులు నగదు కోసం ఎదురు చూస్తున్నారు.వాస్తవానికి పింఛను నాలుగువేలు అనగానే ఎక్కువశాతం మంది వృద్ధులు టిడిపి వైపే మొగ్గు చూపారు. ఓటు వేశారు. మేనిఫెస్టో కూడా ఎక్కువ లబ్ధితో ఆకర్షణీయంగా ఉంది. మరోవైపు వైసిపి అధినేత జగన్ మేనిఫెస్టో కొత్తగా ఏమీలేదనే చర్చ సాగింది. చంద్రబాబు మేనిఫెస్టోకు ఓట్లు పడ్డాయని వైసిపి నేతలే చెబుతున్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తున్న మొదటి హామీగా పింఛను రూ.4వేలు అమలు చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందించనున్నారు. ఎన్‌టిఆర్ భరోసా పేరుతో ఇచ్చే పింఛనుకు కొత్త పింఛను పుస్తకాలు కూడా జారీ చేయాలని నిర్ణయించారు. పింఛను పంపిణీ కార్యక్రమాల్లో ఇళ్లకు వెళ్లే క్రమంలో పార్టీ కార్యకర్తలు కూడా ఉండాలనే సూచనలు అందాయి. పింఛన్ల పంపిణీని ఓ పండుగలా చేయాలని నిర్ణయించారు.

కొనసాగుతున్న నిషేధాజ్ఞలు
బోసిపోయిన బీచ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

సూర్యలంక, రామాపురం, వాడరేవు సముద్రతీరాలు బోసి పోతున్నాయి.

తీరంలో పర్యాటకుల రక్షణ బాధ్యతలను తీసుకోనున్న రీసార్టుల యాజమాన్యాలు

గతంలో సూర్యలంక సముద్రతీరంలో పలువురు యువకులు మరణించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పి చొరవ తీసుకుని ప్రభుత్వపరంగా కొంత, స్థానిక పంచాయతీ నిధుల నుంచి కొంత నగదును సేకరించి గౌరవ వేతనంపై తీరంలో గజ ఈతగాళ్లను నియమించారు. వారు సముద్రతీరం వద్ద ఉంటూ పర్యాటకులకు రక్షణ భాధ్యతను చూసేవారు. ఇదే విధంగా చీరాల ప్రాంతంలో కూడా రిసార్ట్స్ యాజమాన్యాల ఆర్థిక తోడ్పాటుతో రక్షణ చర్యలు చేపట్టాలనుకున్నారు. అది సాధ్యపడలేదు. ఇటీవల కాలంలో రామాపురం వద్ద తీరంలో వరుసగా యువకులు మృతిచెందారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎం మాలకొండయ్య పోలీసు అధికారులు, రిసార్ట్స్ యాజమాన్యాలతో రెండు దఫాలుగా చర్చలు జరిపారు. తీరంలో రక్షణ చర్యలు చేపట్టాలని ఇందులో రిసార్ట్స్ యాజమాన్యాలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. సముద్రతీరంలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి పర్యాటకులందరూ ఆ ప్రదేశాల్లోనే స్నానాలు చేసేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో కాకుండా మరెక్కడ కూడా పర్యాటకులు సముద్రంలో దిగకుండా మొబైల్ పోలీస్ గస్తీలు ఏర్పాటు చేసేలా, సెలవు రోజులు, ఆది వారాలు, అమావాస్య, పౌర్ణమి రోజుల్లో పోలీస్ గస్తీని పెంచి పర్యాటకులకు రక్షణ కల్పించాలని భావించారు. ముఖ్యమైన బీచ్‌ల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. అందుకోసం కొంత నగదును రీసార్ట్స్ యాజమాన్యాల నుంచి ఉమ్మడి నిధిగా సేకరించాలని భావించారు.

గతంలో పర్యాటకులు మృతిచెందిన సమయంలో జిల్లా కలెక్టర్, ఎస్పిలు మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి కొన్ని ప్రతిపాదనలు చేశారు. సముద్రస్నానాల కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే పర్యాటకుల కోసం జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర బీచ్‌ల్లో కొంత ప్రాంతాన్ని ఎంపిక చేసి సముద్రం ఒడ్డున కొద్ది దూరంగా సిమెంట్ స్తంభాలతో ఫెన్సింగ్ వేసి అక్కడ పోలీస్ గస్తీ పెట్టి వచ్చిన పర్యాటకులు అక్కడే సముద్రస్నానాలు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సూర్యలంకలో ఏర్పాటు చేసిన పోలీస్ వాచ్‌టవర్ల మాదిరిగా వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బయ్యపాలెం తదితర ప్రాంతాల్లో వాచ్ టవర్లు నిర్మించాలనుకున్నారు. నిధులు లేక అవి ఆచరణకు నోచుకోలేదు. గతంలో నిషేధాజ్ఞలు పెడితే కొందరు బాపట్ల సమీపంలో నిజాంపట్నం పొగరు వద్ద సముద్రస్నానాలకు వెళ్లి మృతిచెందారు. ఈ నేపథ్యంలో తీరంలో ఎంపిక చేసిన చోట్ల రక్షణ చర్యలు తీసుకుని పర్యాటకులను అనుమతించే దిశగా చర్యలు చేపట్టాల్సిఉంది.

గోల్డ్ మెడల్ సాధించిన సంకల్ప్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గాదంశెట్టి సంకల్ప్ ఎంసెట్‌లో 406వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా 1000 లోపు ర్యాంకులు వచ్చిన వారిని గుర్తించి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందించే కార్యక్రమం నిర్వహించారు. అందులో సంకల్ప్ ఒకరుగా నిలిచారు. ఆదివారం హైదరాబాద్‌లో వాసవి సేవా కేంద్రంలో జరిగిన టాప్ ర్యాంకర్స్‌కు గోల్డ్ మెడల్ అందించి సన్మానం చేసే కార్యక్రమంలో భాగంగా గవర్నర్ కౌన్సిల్ చైర్మన్ గెల్లి రమేష్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గాదంశెట్టి సంకల్ప్ 406వ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్‌కు ఎంపికవడంతో గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఇసి ఇంజనీరింగ్ అకాడమీ సిఎండి వైవి గోపాలకృష్ణమూర్తి, వాసవీ ఫౌండేషన్ ఇంటర్ నేషనల్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్, బ్యాంకు మెన్ చాప్టరు అసోషియేషన్ అధ్యక్షులు పివి రమణయ్య, సంకల్ప్ తల్లిదండ్రులు గాదంశెట్టి శ్రీనావాస్ సావిత్రి దంపతులు తదితరులు సంకల్ప్‌ను అభినందించారు.

టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి-గిద్దలూరు

ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిన మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసీపీకి చెందిన గిద్దలూరు నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మరో 5 మంది కౌన్సిలర్లు ఆదివారం వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో గిద్దలూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన కౌన్సిలర్లు పరుచూరి సుహాసిని, గర్రె సునీత, దేమా చౌడేశ్వరి, పఠాన్ ఖాదర్ ఖాన్, షేక్ అమీరున్నీసా, షేక్ షేక్షావలి, పరుచూరి నాగేశ్వరరావు, గర్రె సుబ్బారావు, దేమా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కౌన్సిల్ రద్దయ్యేనా?

ప్రజాశక్తి-గిద్దలూరు

వార్డు రిజర్వేషన్ల తారుమారుపై కౌన్సిలర్లు ఇరుకున పడనున్నారా.. మాజీ ఎమ్మెల్యే అనుయాయులకు ఎదురుదెబ్బ తగలనుందా.. ముందు జాగ్రత్త కోసమే అధికార పార్టీలో చేరేందుకు పావులు కదిపారా.. అనే సం దేహాలు ప్రస్తుతం గిద్దలూరు నియోజక వర్గ రాజకీయ పరిశీలకుల్లో రేకెత్తుతు న్నాయి. గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిల్ త్వరలో రద్దు కానుందనే సమాచారం ప్రస్తుతం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అనుయా యులు తర్జన భర్జనలు పడుతున్నారు. నాడు అధికారం అండతో ఇష్టారాజ్యంగా వార్డు రిజర్వేషన్లు తారుమారు చేసి తమకు అడ్డే లేదని చెలరేగిపోయిన వీరికి తాజా పరిణామాల నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్ ఏమైపోతుం దో అంటూ ఆందోళన చెందుతున్నారు. నాడు మాజీ ఎమ్మెల్యేతో అంటకాగిన నేతలు నేడు తెలుగుదేశంలోకి వద్దంటూ తెలుగు తమ్ముళ్లు వ్యతిరేకిస్తున్నారు. 2020లో జరిగిన గిద్దలూరు నగర పంచాయతీ సాధారణ ఎన్నికల సందర్భంగా 20 వార్డులకు గానూ 17 స్థానాలలో ఎస్సి, ఎస్టీ, బీసీ, జనరల్ రిజర్వేషన్లు నాటి ఎమ్మెల్యే అనుచరులు ఉద్దేశ్యపూర్వకంగా తారుమారు చేశారు. తారుమారు చేసిన రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించడంతో మునిసిపల్, ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు 17 వార్డు స్థానాల్లో రిజర్వేషన్లు మార్పు చేసినట్లు తేల్చగా, ఆ నివేదిక ప్రభుత్వానికి చేరినప్పటికీ నాటి పెద్దలు ఆ నివేదికను తొక్కిపెట్టారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిల్ రద్దు అంశం మరల తెరపైకి వచ్చింది. దీనిపై త్వరలోనే టీడీపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం బయటకు వచ్చింది. దీంతో ఆ ఉత్తర్వులు నిలుపుదల చేయించడం కోసమే వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు ఆదివారం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.

విధేయత కలిగిన వ్యక్తి బత్తుల కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కొండపి

కోటేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో నిబద్ధత, విధేయత కలిగి ఉండాలని రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పేరయ్య అన్నారు. ఆదివారం కొండపి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బత్తుల కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఏఎస్‌వో శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ శాఖ సెక్రటరి కె ఆదిలక్ష్మి మాట్లాడారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న కోటేశ్వరరావును ఆయన సతీమణితో కలిపి శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు ప్రసాదు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు అనుపమ పాల్గొన్నారు.

సైన్సుకు ప్రాధాన్యత ఇవ్వాలి

జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కుర్రా రామారావు

కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు సైన్స్, శాస్త్రీయ దృక్పథ వ్యాప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు తెలిపారు. ఒంగోలు పివిఆర్ బాలికోన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మండ్లా శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వి మాలకొండారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాశ్, జిల్లా గౌరవ సలహాదారు ఎవి.పులారావు మాట్లాడారు. సమావేశంలో జిల్లా నాయకులు బి తిరుపతయ్య, యు వెంకట్రావు, నల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ఎండి రఫీ, ఎస్‌వి రంగారెడ్డి, షేక్ బషీరున్నీసా బేగం పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నాయకులు చలువాది రమేష్ మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

చలువాది రమేష్ (ఫైల్)

సంతనూతలపాడుకు చెందిన ఆర్యవైశ్య నాయకులు చలువాది రమేష్ (57) చెన్నైలోని విజయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన గత నెల రోజుల నుండి బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఆదివారం ఒంగోలు వాసవి ఆరామ క్షేత్రంలో ఉంచిన ఆయన మృత దేహాన్ని పలువురు సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాసవి ఆరామ క్షేత్రం లో అంత్యక్రియలను నిర్వహించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పొన్నం ఇంద్రబాబు, వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యలమందారెడ్డి, గౌతమ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ చలువాది శ్రీనివాసరావు, వారి కుటుంబీకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, తూనుగుంట మల్లి కార్జునరావు, సుబ్బారావు, ముస్లిం సంఘ నాయకులు షేక్ గౌసాని తదితరులు రమేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

రాజకీయాలకతీతంగా పనిచేయండి
జడ్పీటీసీ నాగిరెడ్డి

ప్రజాశక్తి-కురిచేడు

రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని కురిచేడు జడ్పిటిసి నుసుమ్ వెంకట నాగిరెడ్డి కోరారు. ఆదివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమావేశ మందిరంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జడ్పీటీసీ మాట్లాడారు. గ్రామాల్లో అధికారులు ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలకు పనులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ నివేదికలను సమావేశంలో ప్రవేశపెట్టారు. మండలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు.

CHANGE OF NAME

I, **YADLA SUNIL KUMAR**, S/o. (Late) Ranga Rao, Resident of Flat No. 301, Vishnu Nilayam, Rajeevnagar Extension, Ongole-523002, Prakasam Dt, A.P I have changed My Daughter's name from **YADLA THANVITHA** to **YADLA THAANVI** (New name), hereafter My Daughter's name is known as **YADLA THAANVI** (New Name), **D/o. YADLA SUNIL KUMAR**

CHANGE OF NAME & D.O.B.

I **SHAIK SHAREEFABI**, Date Of Birth **5-7-1941** Mother of (ex) service No-**13985365-A**, Rank-Hav-ACP-1, Name-**SHAIK SHEKSHA VALI**, AMC, Driver Mech Transport was wrongly entered in my son's service documents as **SHAIK SHARIFABEEBI**, Dob **1-7-1944**, instead of **SHAIK SHAREEFABI**, DOB 5-7-1941 for all purpose in future, vide affidavit Notary Regd No 152/2010, Affidavit No-0018405766 Dated 27-06-2024.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలులో
A.S No. 96/2022

Between
వెన్నపూస శ్రీనివాసరెడ్డి ..... అప్పిలెంట్లు
And
దుంపా చంద్రశేఖర్ రెడ్డి మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

To
R3) గోరపర్తి జయలక్ష్మి W/o జి.వి సుబ్బరాజు, వయస్సు 66, గృహిణి. R/o నిర్మల్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా,
R5) గోరపర్తి శైలజ D/o జి.వి సుబ్బరాజు, వయస్సు 51, గృహిణి, R/o నిర్మల్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా,
R6) గోరపర్తి మాధవి D/o జి.వి సుబ్బరాజు, వయస్సు 46, గృహిణి, R/o నిర్మల్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా..

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై అప్పీలులో 3, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు అప్పీలు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టువారు తే.18-07-2024దికి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే.18-07-2024 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పైకేసు విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసుకొనగలరు. లేనియడల కోర్టు వారు పైఅప్పీలును మీ పరోక్షములో విదారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది : 18-07-2024
ఉదయం 10.30 గంటలకు. ఇట్లు

విరిగినేని నరసింహారావు
జాజుల మాధురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి,
అప్పిలెట్ల తరపు న్యాయవాదులు,
పుష్పా క్లినిక్ లోపల, రాజాపానగల్ రోడ్,
Cell : 9440077226

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలులో
I.A No : 870/2022
A.S No : 96/2022

Between
వెన్నపూస శ్రీనివాసరెడ్డి ..... అప్పిలెంట్లు
And
దుంపా చంద్రశేఖర్ రెడ్డి మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

To
R3)గోరపర్తి జయలక్ష్మి W/o జి.వి సుబ్బరాజు, వయస్సు 66, గృహిణి. R/o నిర్మల్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా,
R5)గోరపర్తి శైలజ D/o జి.వి సుబ్బరాజు, వయస్సు 51, గృహిణి, R/o నిర్మల్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా,
R6)గోరపర్తి మాధవి D/o జి.వి సుబ్బరాజు, వయస్సు 46, గృహిణి, R/o నిర్మల్ నగర్, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా..

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై అప్పీలు లో 3, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు అప్పీలులో IAనోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే. 18-07-2024 ది కి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 18-07-2024 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పైకేసు విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసు కొనగలరు. లేనియడల కోర్టువారు పై అప్పీలులో I.Aను మీపరోక్షములో విదారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడ మైనది.

వాయిదా తేది : 18-07-2024
ఉదయం 10.30 గంటలకు. ఇట్లు

విరిగినేని నరసింహారావు
జాజుల మాధురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి,
అప్పిలెట్ల తరపు న్యాయవాదులు,
పుష్పా క్లినిక్ లోపల, రాజాపానగల్ రోడ్,
Ph: 9440077226

వ్యక్తి హత్య

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం రామాపురం గ్రామంలో గ్రామానికి చెందిన అన్నపురెడ్డి ఎలమందయ్య గారి చిన్న రంగారెడ్డి(52)అనే వ్యక్తి గ్రామం నుంచి పాలెం వెళ్లే దారిలో శనివారం రాత్రి హత్యకు గురయ్యారు. సమాచారం అందుకున్న గిద్దలూరు సిఐ వైవీ సోమయ్య, రాచర్ల ఎస్ఐ మూర్తి పోలీసులు ఘటనా స్థలం చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-పామూరు

పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారులు నిల్వ ఉంచగా స్థానిక సీఐ శ్రీరాం నాయక్, ఎస్ఐ సైదుబాబు దాడి చేసి 223 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పామూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన శ్రీ వెంకటేశ్వర టవర్స్‌లో 253 బస్తాలు రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారం రావడంతో శనివారం రాత్రి 12 గంటల సమయంలో శ్రీ వెంకటేశ్వర టవర్స్ వద్దకెళ్లి పరిశీలించారు. అక్కడున్న రూమును తాళాలు వేసి ఉండగా ఆ రూమ్ బాడుగకు తీసుకున్న చేనికల శ్రీనివాసులు తీసుకొని వచ్చి రూమ్ తాళాలు తీయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు సీఐ గుర్తించారు. తహశీల్దారుకు సమాచారం అందించగా వీఆర్వోలు కాజా, రఫీ, దినేష్, మహమ్మద్ రఫీలను పంపించారు. మొత్తం రేషన్ బియ్యాన్ని లెక్కలు వేయగా 223 బస్తాలు ఉన్నట్లు నిర్ధారించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఆదివారం సంబంధిత అధికారులైన సామేలుకు బియ్యాన్ని స్వాధీనం చేసినట్లు సిఐ తెలిపారు. అక్రమ వ్యాపారి చెనిగల శ్రీనివాసులు పోలీసుల కస్టడీలో ఉన్నారు.

కారు, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం చెర్లోపల్లి గ్రామం సమీపాన అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఆదివారం కారు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు రోడ్డు పక్కన పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బేస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందిన గురవయ్య(60)గా పోలీసులు గుర్తించారు.

ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు నియోజకవర్గం గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండలాల ప్రభుత్వ ఉద్యోగులు ఆదివారం గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల భవనంలో గిద్దలూరు తాలూకా యూనిట్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం సంఘాన్ని ఎన్నుకున్నారు. ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గిద్దలూరు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా వైపి రంగయ్య, కార్యదర్శిగా సంధాని జానీ బాషా, సహా అధ్యక్షులుగా విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా రానా ప్రతాప్, 17మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా ఎస్వీ రమణారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా ఏపీ రంగారెడ్డి, అబ్జర్వర్‌గా సయ్యద్ మసూద్ అలీ వ్యవహరించారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి వరకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పింఛనుదారుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాథ్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ ఆదాం సాహెబ్ పాల్గొన్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు.

నేడు పెంచిన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జూలై 1వ తేదీన పేదల ఇంట్లో పండుగ వాతావరణం కన్పించనుంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పండుగను ఊరువాడ ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో 36,581 మందికి రూ.24 కోట్ల 99 లక్షల 95 వేల 500లను పింఛన్‌ల రూపంలో అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మెడబలిమి అచ్యుతరావు, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎనుముల నాగేశ్వరరావు, నాయకులు మాదాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జూలై 1న సోమవారం జరగనుండగా కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి ఆదివారం టిడిపి శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, ముచ్చుమారి చెంచి రెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డి, ఐవీ నారాయణ, వివిఆర్ మనోహర్రావు, జె సద్గురు, చింతలపూడి తిరుపాలు, బ్రహ్మారెడ్డి, కనిగిరి మనోహర్రావు, అచ్చాల రవి, తమ్మినేని సురేంద్ర పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్: పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం టిడిపి కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్ పద్మావతమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌సి మాలకొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ బొబ్బూరి రమేష్, షేక్ రజ్జబ్ బాషా, బత్తుల వెంకటాద్రి, చావా శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండల, పట్టణ, గ్రామ స్థాయిలో ఎన్‌డిఏ కూటమి శ్రేణులందరూ భాగస్వామ్యం కావాలని హనుమంతునిపాడు మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి కోరారు. సచివాలయ సిబ్బందితో ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పండుగ వాతావరణంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ మండల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో దొడ్డిచింతల సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, బ్రహ్మంగౌడ్, చీకటి వెంకటసుబ్బయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కొడాలి అరుణాదశరథ, మురహరి నరసయ్య, ఎర్రయ్య, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పిసిపల్లి: పెన్షన్ పంపిణీలో టిడిపి కార్యకర్తలు పాల్గొనాలని పిసిపల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. తెలుగుదేశం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అన్నారు.

వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆవులవారిపాలెంకు చెందిన తాతయ్య అనే నిరుపేద వ్యక్తికి అకస్మాత్తుగా చిన్న మెదడు ప్రక్కన కణితికారణంగా ఇంట్లో ఉన్న భార్య బిడ్డలను కూడా గుర్తు పట్టలేని స్థితికి చేరుకున్నాడు. తన పేరు, ఆకలి దప్పులు తెలియని పరిస్థితిలో ఉండగా తనకు ఆపరేషన్‌కు రూ.20 లక్షల వరకూ ఖర్చు అవుతుందని అనేసరికి వారికి ఆపరేషనుకు శక్తి లేక ఆగిపోయారు. అతనికి అన్ని పరిచర్యలు తన భార్య చూసుకుంటుంది. ఈ పరిస్థితిని గమనించిన సేవా సదన్ రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి మాల్యాద్రి ఉపాధ్యక్షురాలు సులోచన, ప్రధాన కార్యదర్శి జి శంకర్‌రెడ్డితో సంప్రదించి సేవా సదన్ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులు కట్టా ఏసునాదంతో కలిసి ఆదివారం ఆ పేద కుటుంబానికి రూ.6000 సహాయం చేశారు.

ఆర్మీ జవాన్ మృతి

ప్రజాశక్తి-రాచర్ల

రామకృష్ణారెడ్డి (ఫైల్)

రాచర్ల మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల రామకృష్ణారెడ్డి(47) జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లోని లడక్ ప్రాంతంలో సైనిక విధులు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారెడ్డి తన విధుల్లో భాగంగా శుక్రవారం రాత్రి యుద్ధ ట్యాంకులో నది దాటే క్రమంలో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో యుద్ధ ట్యాంకు బోల్తా పడి అందులో ఉన్న ఆరుగురు సైనికులు కొట్టుకుపోయారు. కొట్టుకుపోయిన సైనికుల మృతదేహాలను బయటకు తీసిన ఆర్మీ అధికారులు వాటిని వారివారి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆ క్రమంలో రామకృష్ణారెడ్డి మృతదేహం స్వగ్రామం కాల్వపల్లెకు సోమవారం రానుంది. రామకృష్ణారెడ్డి 2025 జనవరిలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయనకు తల్లి, తండ్రి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం కాల్వపల్లెలో నివాసం కోసం నూతన గృహాన్ని కూడా నిర్మించుకున్నారు. గృహప్రవేశం కూడా జరగకుండానే రామకృష్ణారెడ్డి మృతి చెందడం పట్ల గ్రామస్తులు, ఆ కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి చెందారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

- గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం - 5,260 మందికి ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం కూటమి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 5,260 మంది వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వైద్య శిబిరాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్‌టిఆర్, గాంధీ విగ్రహాలకు పూలమాలనేసి నివాళులర్పించారు. అనంతరం 9 రూములలో 18 మంది డాక్టర్లు అన్ని రకాల జబ్బులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన మంచి ప్రభుత్వం ఏర్పడిందని, పవన్ కళ్యాణ్ మరియు మోడీ సహాయ సహకారాలతో అందరికీ ఆమోదయోగ్యమైన స్వపరిపాలన అందుతుందన్నారు. దర్శి నియోజకవర్గంలో తాను మొదటగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అదే విధంగా రాబోయే కాలంలో కూడా అనే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. దర్శి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. ఈ

వైద్యసేవలందిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

సందర్భంగా వైద్య సేవలు అందించిన రోగులందరికీ మందులు, కిట్లుతోపాటు పండ్లు, భోజనం ప్యాకెట్లు అందించారు. నరసరావుపేట నుంచి వచ్చిన డాక్టర్ల బృందం వైద్య సేవలందించింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, కలవకొలను శేఖర్‌బాబు, 2వ వార్డు కౌన్సిలర్ విసి రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ దారం నాగవేణి, సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, మల్లికార్జున, దారం మాలకొండ, తిరుమల వెంకీ, వైస్ చైర్మన్ తలారి కోటయ్య పాల్గొన్నారు.

చిన్నారుల మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

వాగులో పడి ఇద్దరు చిన్నారులు మృతి

ప్రజాశక్తి-దర్శి

ప్రమాదవశాత్తు వాగులో పడిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటన మండల పరిధిలోని తూర్పు వీరాయపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... తూర్పు వీరాయపాలెంలో టిడిపిలో ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కోలాటం ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా కోలాటాన్ని తిలకించేందుకు అక్కా, చెల్లెలు బిడలైన పొదిలి మండలం ఏలూరు గ్రామానికి చెందిన ధర్నాసి రమణ(10), అద్దంకి మండలం వేలమూరుపాడు చెందిన పులి రాఘవ(12) తమ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని వాగు వద్ద ఆడుకుంటున్నారు. ప్రమాదవశాత్తు వాగులో పడిపోయారు. వాగులో లోతైన గుంట ఉండటంతో అందులో మునిగిపోవడంతో ఊపిరి ఆడక చనిపోయారు. ఈ విషయం గురించి తెలుసుకున్న తెలుగుదేశం కూటమి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత సాగర్ చిన్నారుల మృతదేహాలను సందర్శించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.

బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు మండలం వేముల గ్రామంలో వినుకొండ నాగరాజు(50) అనే వ్యక్తి ఆదివారం చేపలు పడుతూ ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడ్డాడు. ఈత రాకపోవడంతో మృతి చెందాడు. నాగరాజుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలున్నారు. ఈ ఘటనతో బంధువులు బోరున విలపించారు.

ఎంపిడిఒతో మాట్లాడుతున్న నాయకులు, కూలీలు

ఉపాధి పనులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఉపాధి పనులు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో శ్రీహరికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనులు సరిగ్గా జరగడం లేదని అన్నారు. కూలీలకు చేతినిండా పనులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆగిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని, ఇప్పటివరకు చేసిన పనులకు డబ్బులు ఇవ్వాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో శ్రీహరి ఉపాధి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొంగాల చిన్న మసలయ్య, వెల్సన్, కాకుమాను సుబ్బారావు, కనపర్తి సుబ్బారావు, ఉపాధి కూలీలు గోవిందమ్మ, ఆదిలక్ష్మి, సుజాత, రమణ ఉన్నారు.

రాయప్రోలు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

జాతిని జాగృతం చేసిన రాయప్రోలు

ప్రజాశక్తి - బాపట్ల

ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ దేశభక్తి కవిత్వంతో జాతిని జాగృతం చేసిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు చిరస్మరణీయులని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబా అన్నారు. రాయప్రోలు సుబ్బారావు 40వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాల్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆదివారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు సంస్కృతి అంటే ఆయనకు వల్ల మాలిన అభిమానం అన్నారు. తెలుగు తల్లి అనే భావనకు ఆయనే ప్రాణం పోశారని అన్నారు. ఆ విధంగా బాపట్లను తెలుగు తల్లి పుట్టినిల్లుగా తీర్చిదిద్దారని అన్నారు. తన ప్రబోధ కవిత్వంతో రాయప్రోలు ఆంధ్రుల్లో ఐక్యత తెచ్చారని అనారు. ఆంధ్ర కవిత్వంపై అధునాతన ముద్ర వేసిన వారిలో రాయప్రోలు అగ్రగణ్యులని అన్నారు. నవ్య కవిత్వ ప్రవక్తగా, అభినవ నన్నయగా ఖ్యాతి గడించారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాఘవరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

పెన్షన్ల పంపిణీ జూలై 1న అట్ట హాసంగా నిర్వహించా లని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆది వారం పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రాక ముందు నుంచే ఏప్రిల్ నుండి పెంచిన పెన్షన్ను జూలై 1 నుండి ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అధికార యంత్రగంతో పాటు వార్డులు, గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా పెన్షన్ రూ.4వేలుగా పెంచడంతోపాటు విభిన్న ప్రతిభావంతులకు రూ.6వేలకు పెంచి మరింత ధైర్యాన్ని కల్పిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. పెన్షన్లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయుకు, సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ నూతన అధ్యక్షులు తోకల కృష్ణమోహన్

స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనం నందు క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాస రావు అధ్యక్షతన 2024-2025 సంవత్సరం నకు కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నూతన అధ్యక్షునిగా తోకల కృష్ణ మోహన్, కార్యదర్శి గా కోమటి ఆంజనేయులు, కోశాధికారిగా పంబి సదానందరెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. సభ్యులు, డైరెక్టర్లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో ట్రైనర్ కొల్లా నరేంద్ర కుమార్, కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, సదా నందరెడ్డి పాల్గొన్నారు. ఎంపికైన నూతన కార్యవర్గానికు శుభాకాంక్షలు తెలిపారు. జూలై 1న నూతన కార్యవర్గం ప్రమా ణ స్వీకారం చేస్తారని తెలిపారు. డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ జాస్తి రంగారావు, అన్నే రత్న ప్రభాకర్ హాజరౌతారని తెలిపారు.

4న విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భాను తేజ

నీట్ పరీక్షల నిర్వహణలో అవక తవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 4న దేశ వ్యాప్తంగా జరుగుతున్న విద్యాసంస్థల బంద్ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు డివిఎన్ భాను తేజ కోరారు. స్థానిక ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా జూలై 4న విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కోసం జరిగే బంద్లో విద్యార్థులు పాల్గొనాలని కోరారు. బందుకు ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా నీట్ పరీక్షల్లో నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త విశ్వ విద్యాలయాల్లో విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తున్నవారిపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా మూసివేసిన పాఠశాలను తెరిపించి, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను ఆయా రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు. విద్యా రంగానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మణికంఠ, ఆనంద్ కుమార్, బాబి, ఎస్ మణికంఠ, ఆదిత్య పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

ట్రాన్స్ఫార్మర్ ప్రారంభిస్తున్న ఇఇ నల్లూరి మస్తానరావు

పట్టణంలోని విద్యుత్తు సమస్యలు ఒక్కొక్కటిగా అధికారులు పరిష్కరిస్తున్నారు. రామ్ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ఆరో వార్డులో రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన 63 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ను స్థానిక వార్డు కౌన్సిలర్ గంప రజినితో కలిసి ఈఈ నల్లూరి మస్తాన్రావు ఆదివారం ప్రారంభించారు. పట్టణంలో లోఓల్టేజ్ సమస్య ఉన్న ప్రతి చోటా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో పట్టణ ఈఈ ఆర్ శివప్రసాద్, విద్యుత్ అధికారులు ఏడుకొండలు, గంప విజయ్ కుమార్, లహరి, చిన్న రాముడు పాల్గొన్నారు.

పంగులూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఖోఖో క్రీడాకారులు

అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం

ప్రజాశక్తి- పంగులూరు

అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం సందర్భంగా పంగులూరులో ఆదివారం ఖోఖో క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల నుండి ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి మాట్లాడుతూ ఖోఖో క్రీడకు పంగులూరు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గ్రామస్తులు, పెద్దల సహకారంతో గత 30ఏళ్ళుగా ఇక్కడ ఖోఖో క్రీడ దినదిన అభివృద్ధి చెందిందని చెప్పారు. ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఏర్పాటు చేసి క్రీడా కారులను తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామం ఖోఖో క్రీడకు చిరునామాగా మారిందన్నారు.

టిడిపి విజయోత్సవ పాదయాత్ర

ప్రజాశక్తి - కొల్లూరు

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి 164 సీట్లతో భారీ విజయాన్ని సాధించిన సంద ర్భంగా జూలై 1న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్థంభం సెంటర్ వినాయక గుడి నుండి తిరుమల వరకు విజయోత్సవ పాదయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్య మండలి నాయకులు

కళాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - చీరాల

కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చీరాలలో త్వరలో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, ఎస్ అనిల్ తెలిపారు. స్థానిక ఎస్డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ సుబ్బారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతిభ కలిగిన కళాకారులను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. త్వరలోనే చీరాల ప్రాంతంలో సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించి స్థానిక కళాకారులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఇటీవల ఈపూరిపాలెంలో యువతి సుచరితపై జరిగిన ఘటన అమానుషమని అన్నారు. అలాంటి ఘటనలు మరల పురావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో పి కిరణ్, ఎం అయ్యప్పరెడ్డి, నాగరాజు, ఎం సత్యమూర్తి, రాంబాబు పాల్గొన్నారు.

నేడు పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి - వేమూరు

ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా జులై 1నుండి పెంచిన రూ.4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రూ.3వేలతో కలిపి రూ.7వేలను అందించనున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్క ఆనందబాబు పాల్గొంటారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ను ఏప్రిల్ నుండి పెంచిన ప్రకారం నెల అదనంగా రూ.వెయ్యి చొప్పున రూ.3వేలు కలిపి ఇవ్వనున్నట్లు తెలిపారు. పెన్షన్ను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు

స్వశక్తి సంఘాల అభివృద్ధే లక్ష్యం

- రుణాలిచ్చేందుకు పోటీపడుతున్న బ్యాంకులు
- పురోగతిలో మహిళా మార్ట్లు
- వీధి వ్యాపారులకు రుణాలిచ్చేందుకు చర్యలు
- మెప్మా పీడీ టి.రవికుమార్ వెల్లడి

ముఖాముఖి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్వయం సహాయక సంఘాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ళ రవికుమార్ తెలిపారు. పట్టణ స్వశక్తి సంఘాలు తీసుకున్న రుణాలకు 98 శాతం రీపేమెంట్ చేయటంతో అధిక మొత్తంలో రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందు కొస్తున్నాయన్నారు. పిఎం స్వనిధి కార్యక్రమంలో వీధి వ్యాపారులకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు మహిళా మార్ట్ల ద్వారా నిత్యావసర వస్తువుల విక్రయాలు పెరుగుతున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని మార్ట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మెప్మా ద్వారా స్వశక్తి సంఘాలకు ఇస్తున్న రుణ సదుపాయం, ఇతర రాయితీలను పీడీ ప్రజాశక్తికి వివరించారు అవన్నీ ఆయన మాటలల్లోనే....

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పరిధిలో ఒంగోలు నగర పాలక సంస్థలో పాటు మార్కాపురం మున్సిపాలిటీ, చీమకుర్తి, దర్శి, గిద్దలూరు, పొదిలి నగర పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 9,420 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. అందులో 92,802 మంది సభ్యులు ఉన్నారు. మహిళలు తయారు చేసిన వస్తువులను ఈ-మార్ట్ ద్వారా విక్రయిస్తున్నారు.

రుణాలిచ్చేందుకు పోటీపడుతున్న బ్యాంకులు

స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు పోటీ పడుతున్నాయి. 2024-24 ఆర్థిక సంవత్సరంలో 5,596 స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీలో రూ.823.6 కోట్ల రుణాలను ఎస్బిఐ, యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకులు అందజేశాయి. ఎపిజిబి, పిడిసిసి బ్యాంకులు, హెచ్డి ఎఫ్సి బ్యాంకులు తక్కువ రుణాలు ఇస్తున్నాయి.

నారీశక్తిలో రుణాలకు కసరత్తు

నారీ శక్తి పథకంలో ఎలాంటి ష్యూరిటీ లేకుండా రూ.10 లక్షల బ్యాంకు రుణాలు ఇప్పించేలా కసరత్తు చేపట్టాం. ఇప్పటికే 10 సంఘాలకు కోటి రూపాయల రుణాలు ఇచ్చాం. భవిష్యత్తులో రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం.

పురోగతిలో మహిళా మార్ట్లు

ప్రజలకు అందుబాటు ధరలలో నిత్యావసర వస్తువులను అందించేందుకు ఏర్పాటు చేసిన మహిళా మార్ట్లు పురోగతిలో సాగుతున్నాయి. మహిళలను వ్యాపారులు చేయాలనే దృక్పథంతో ఒంగోలు నగరంతో పాటు మార్కాపురంలో మహిళా మార్ట్లు ఏర్పాటు చేశారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ 3600 మంది సభ్యులు రూ.150 చొప్పున ఐదు లక్షల పెట్టుబడితో నిర్వహించబడుతోంది.

వీధి వ్యాపారులకు రుణాలు

ప్రధాన మంత్రి స్వనిధి పథకంలో వీధి వ్యాపారులకు రుణాలు అందిస్తున్నాం. పట్టణ ప్రాంతాలలోని వీధి వ్యాపారులకు రూ.10 వేలు నుంచి రూ.50 వేల వరకు రుణాలు అందిస్తున్నాం. అతి తక్కువ వడ్డీ రేటుకు వీధి వ్యాపారులకు రుణాలు అందజేస్తున్నాం. డిజిటల్ టెక్నాలజీలో వ్యాపార లావాదేవీలు నిర్వహించేందుకు జులై 1 నుంచి 6 వరకూ వీధి వ్యాపారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

ఈ-మార్ట్లో ఉత్పత్తుల విక్రయాలు

స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్లైన్లో విక్రయాలు జరిపేందుకు ఒంగోలు మెప్మా కార్యాలయంలో ఈ-మార్ట్ నిర్వహిస్తున్నాం. ఇందుకు జిల్లా రిసోర్స్పర్సన్ను నియమించి మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్నాం.

దళారుల పాపం..పేదలకు శాపం

గుడిసెలు తొలగిస్తుండంతో పేదల్లో ఆందోళన

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

రెవెన్యూ అధికారులు దళారులు కలిసి చేసిన పాపం మండల కేంద్రమైన సిఎస్ పురంలోని పేదలకు శాపంగా మారింది. రెవెన్యూ అధికారులకు మామూళ్ల ఇచ్చిన దళారులు ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు చేపట్టారు. ఆ ఆక్రమణలను తొలగించే క్రమంలో పేద ప్రజలు నివాసం ఉంటున్న గుడిసెలను కూడా అధికారులు తొలగిస్తుండటంతో పేదలు ఆందోళన చెందుతున్నారు. వివరాలలోకెళ్తే.. సిఎస్ పురం రెవెన్యూ పరిధిలోని 147/1లో ప్రభుత్వ భూమి వుంది. సిఎస్ పురంలో సొంత ఇల్లు లేని పలువురు పేదలు ఈ స్థలంలో గుడిసెలు వేసుకుని గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల కాలంలో పలువురు దళారులు ఇక్కడ నుంచి బదిలీ అయిపోయిన రెవెన్యూ అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి ఈ స్థలంలో అక్రమంగా పట్టాలు తయారుచేసి ఆక్రమణలు చేపట్టారు. పలువురు బేస్మెంట్లు, రేకుల షెడ్లు వేసి, వాటి చుట్టూ తమకు కావలసిన మేర స్థలంలో ప్రహరీలు నిర్మించుకొని ఆక్రమణలు చేపట్టారు. జోరుగా ఆక్రమణలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు తమకు సంబంధం లేనట్లు వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారడంతో అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు రెవెన్యూ అధికారులు గత రెండు రోజుల నుంచి ఈ ఆక్రమణలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. అక్రమార్కులు ఆక్రమించుకున్న ఆక్రమణలతోపాటు పేదలు నివాసం కోసం ఏర్పాటు చేసుకున్న గుడిసెలను కూడా తొలగిస్తున్నారు. దీంతో నివాస గృహాల్లోని పేదలు రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఇంటి స్థలం ఇవ్వాలంటూ దాదాపు 15 సంవత్సరాలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని, ప్రజా ప్రతినిధులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ తమ మొర ఆలకించలేదని, విధి లేని పరిస్థితులలో తాము గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామని తెలిపారు. అయితే ఇప్పుడు ఆ గుడిసెలను కూల్చివేస్తే తాము ఎక్కడికి వెళ్లాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో లేఔట్లు వేసి ఇంటి స్థలం ఇస్తామని ఇప్పుడు రెవెన్యూ అధికారులు చెబుతున్నారని 15 సంవత్సరాలుగా ఇంటి స్థలం ఇవ్వనివాళ్లు ఇప్పుడు ఇస్తారన్న గ్యారెంటీ ఏమిటంటూ వారు ప్రశ్నిస్తున్నారు. వారు పట్టాలు ఇచ్చినా మళ్లీ గుడిసె నిర్మించుకోవాలంటే లక్షకు పైగా ఖర్చు అవుతుందని, కూలి పనులు చేసుకుని జీవనం సాగించే తమకు మళ్లీ గుడిసె నిర్మించుకోవడం భారమవుతుందని వాపోతున్నారు. మళ్లీ పట్టాలు ఇస్తామని చెబుతున్న అధికారులు తాము ఇప్పుడు నివాసం ఉంటున్న గుడిసెలను కూల్చకుండా అదే స్థలానికి తమకు పట్టాలు ఇవ్వవచ్చు కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ నివాస గృహాలను కూల్చకుండా తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

ఇళ్లను ప్రొక్లయిన్‌తో తొలగిస్తున్న దృశ్యం

సిపిఎం నేతల పరిశీలన

ఆక్రమణల తొలగింపు పేరుతో పేద ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. అధికారులు ఆక్రమణలను తొలగిస్తున్న ప్రదేశాన్ని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న పేదలు ఊసా వెంకటేశ్వర్లుకు తమ ఆవేదనను వివరించారు. ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలు నివాసం ఉంటున్న గృహాలను కూల్చివేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం చేస్తే వారి తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

గుడిసెను కూల్చేస్తే మేము ఎక్కడకు పోవాలి?

బొజ్జ అంకమ్మ

కూలి నాలి చేసుకుని, పొరక పుల్లలు అమ్ముకుని సంపాదించిన డబ్బు రూ.3 లక్షలు దాకా ఖర్చు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్నాను. నేను నివాసం ఉంటున్న గుడిసెను కూల్చివేస్తే మేము ఎక్కడికి పోవాలి. నాకు ఎక్కువ స్థలం వద్దు నేను ఏర్పాటు చేసుకున్న గుడిసె ఉండే స్థలం వరకే నాకు పట్టా ఇప్పించండి చాలు.

రూ.2 లక్షల నష్టం చేశారు

ఏలూరి విజయలక్ష్మి

ఇంటి స్థలం ఇప్పించాలని రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. అద్దె ఇంట్లో ఉండే స్తోమత లేక ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నాము. దాదాపు రెండు లక్షల దాకా ఖర్చు అయింది. ఇక మంచి రోజు చూసుకొని ఇంట్లోకి రావాలనుకున్నాము. ఈలోపు మా ఇంటిని కూల్చివేసి మాకు రెండు లక్షల వరకు నష్టం చేశారు.

కేసులు పెడతామని బెదిరించారు

రాగి వెంకటమ్మ

మా గుడిసెలను కూల్చి వేస్తే మేము ఎక్కడికి వెళ్లాలంటూ తహసీల్దారును అడుగగా 'మీరు ఎక్కువగా మాట్లాడుతున్నారు మీపై కేసులు పెడతాము' అంటూ తహసీల్దార్ నాగుల్ మీరా మమ్మల్ని బెదిరించారు.

నేడు వైద్య సేవా పురస్కారం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా జులై 1న జవహర్ నర్సింగ్ హోం, చీమకుర్తి లయన్స్‌క్లబ్, జనవిజ్ఞాన వేదికల ఆధ్వర్యంలో డాక్టర్ బందా జవహర్ వైద్య సేవా పురస్కారం-2024 అందజేస్తున్నట్లు పురస్కార కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో లాభాపేక్ష లేకుండా, వృత్తికే అంకితమై ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను గుర్తించి పురస్కారం అందించి గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా రావినూతల గ్రామంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ ఈదుపుగంటి హృదయనాథ్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. పురస్కారం కింద సర్టిఫికెట్, మొమెంటో, రూ.లక్ష విలువ కలిగిన వెండి షీల్డు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం స్థానిక జవహర్ నర్సింగ్ హోం ఎదురుగా ఉన్న జెఅండ్‌ఎం ఫంక్షన్ హాలులో జరిగే కార్యక్రమంలో వైద్యులు, లయన్స్‌క్లబ్, జెవివి సభ్యులు, మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బైక్ ర్యాలీలో ముత్తుముల అశోక్‌రెడ్డి

'ముత్తుముల' ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో ఆదివారం టిడిపి కార్యకర్తల కోరిక మేరకు రెండు దశాబ్దాల కాలంగా టిడిపి జెండాను మోసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు వారి కోరిక మేరకు తాటిచెర్ల మోటు నుంచి గోవిందపల్లి గ్రామం వరకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కొమరోలు మండలంలో ఎమ్మెల్యేగా అశోక్‌రెడ్డి తొలి పర్యటనలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, అనప వీరశేఖర్, బిజ్జం వెంకటరామిరెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం అనప వీరశేఖర్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ముత్తుముల తొలిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా టిడిపి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

నేడు పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు నియోజకవర్గంలో 39,991 పెన్షన్‌దారులకు 27 కోట్ల 11 లక్షల 35 వేల 5 వందల రూపాయలు బ్యాంకుల నుంచి డ్రా చేశామని గిద్దలూరు నియోజకవర్గ పెన్షన్ పంపిణీ ప్రత్యేక అధికారి డి నాగజ్యోతి తెలిపారు. జూలై 1వ తేదీ పెరిగిన పెన్షన్ డబ్బును సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షనుదారులకు పంపిణీ చేస్తామని, పెన్షన్ నగదుతో పాటు గౌరవ ముఖ్యమంత్రి లెటర్ కూడా వారికి అందిస్తామని తెలిపారు. జూలై 1వ తేదీ 95 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయాల్సి ఉందని, మిగిలిన పెన్షన్లు జులై 2న పంపిణీ చేయవలసి ఉంటుందన్నారు. ఎవరైనా పెన్షన్‌దారులు ఇతర ప్రదేశాలకు వెళ్లి ఉంటే వారు కూడా రేపు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పెన్షన్ పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు

6న మాక్ వెబ్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ఒంగోలు

వెబ్ కౌన్సెలింగ్‌కు హాజరు కానున్న ఇంజినీరింగ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6న స్థానిక ఎ1 ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక మాక్ వెబ్ కౌన్సెలింగ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు బ్రిలియంట్ సంస్థల అధినేత డాక్టర్ న్యామతుల్లా బాషా తెలిపారు. స్థానిక బ్రిలియంట్ సంస్థ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. మాక్ వెబ్ కౌన్సెలింగ్ ప్రోగ్రామ్‌కు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, విశ్రాంత డిజిపి కిషోర్ కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. దేశంలోనే పేరొందిన ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్శిటీలు తమ విద్యా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు అసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా ఇద్దరికి ల్యాప్‌టాప్ అందజేయనున్నట్లు తెలిపారు. ల్యాప్‌టాప్ లక్కీ డిప్ కూపన్ల కోసం, ఉచిత బస్ పాస్ కోసం, ఎంట్రీ పాస్ కోసం ఒంగోలు అంజయ్య రోడ్‌లోని బ్రిలియంట్ సంస్థలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహూర, కోర్స్ కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ ఆకీల్, ఈవెంట్ మేనేజర్ నాగార్జున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యామతుల్లా బాషా

ఎమ్మెల్యేను కలిసిన పోస్టల్ ఉద్యోగులు

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని ఆదివారం పోస్టల్ ఉద్యోగులు కలిసి శాలువా, పూల మాలలతో సన్మానించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ జివి శ్రీనివాసులు, పోస్టల్ ఎఎస్పి మదన్మోహన్, గిద్దలూరు ఇన్‌స్పెక్టర్ టి శ్రీనివాసులు, కంభం ఇన్‌స్పెక్టర్ షేక్ మహమ్మద్ అలీ, గిద్దలూరు పోస్టుమాస్టర్ సిహెచ్ శ్రీధర్‌రెడ్డి, కంభం పోస్టుమాస్టర్ ఎస్ రంగస్వామిరెడ్డి పాల్గొన్నారు. .

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

శ్రద్ధాంజలి

ప్రేమ ఆప్యాయత, అనురాగాలు
పంచి ఇచ్చి... కష్టసుఖాలలో
తోడుగా నిలిచి.. కుటుంబ
అభివృద్ధి కోసం అహర్నిశలు
శ్రమించి.. మా ఇంటి గృహలక్ష్మిగా
జీవితంలో సగభాగమైన నీవు...
అకాల మృత్యువుతో భౌతికంగా
మాకు దూరమైనా...
నీ జ్ఞాపకాలు
నిత్యం స్మరించుకుంటూ...
నీ ఆలోచనలతో ముందుకు
సాగుతూ... అశ్రునయనాలతో
అంజలి ఘటిస్తూ....

కీ॥శే॥ మొనపాటి కోటమ్మ గారు
మరణం:.17-06-2024

భర్త : మొనపాటి వెంకటేశ్వర్లు
మరియు కుటుంబ సభ్యులు

గమనిక :
మొనగపాటి కోటమ్మ గారి పెద్దకర్మ
1-7-2024 సోమవారం, కొరిశపాడు మండలం,
తమ్మవరం గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును

జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ వకుల్ జిందాల్

నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నూతన చట్టాలు సోమవారం నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి రానున్నాయని, నూతన చట్టాలపై పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరు రేంజ్ పోలీస్ అధికారులకు నూతన చట్టాలపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పి ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఐపిఎస్ అధికారి ఇ దామోదర్ బాపట్ల, పల్నాడు జిల్లాల ఎస్‌పి ఆహ్వానం మేరకు నూతన చట్టాల గురించి పోలీస్ అధికారులకు క్షుణ్ణంగా వివరించి, వారి సందేహాలను నివత్తి చేశారు. నూతన చట్టాలపై అధ్యయనం కోసం నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బిఎస్ఎ) చట్టాల గురించి, పాతచట్టాలు – కొత్త చట్టాల మధ్య వ్యత్యాసాల గురించి వివరించారు. కార్యక్రమంలో గుంటూరు రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్‌పిలు, ఎస్‌పై స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

రోటరీ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

సామాజిక సేవ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనంలో 38మంది విద్యార్థులకు సైకిళ్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈపూరుపాలెం గరల్స్ హైస్కూల్లో 10వ తరగతిలో 580మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐఐటిలో సీటు కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని బూదాటి మౌక్తికకు ఆయన సెల్ ఫోన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ సేవల్లో ముందుంటూ పేదలకు చేయూత అందించాలనే మంచి సంకల్పంతో పని చేస్తున్న తీరు హర్షనీయం అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన కొండయ్యను రోటరీ ప్రతినిధులు సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత్ కుమార్, జివై ప్రసాద్, గుర్రం రాఘవరావు, శీరాం రమేష్, జాగర్లమూడి సురేష్, రామారావు, శివరంగనాయకులు, ముప్పల వెంకట రమణారావు, వీరాంజనేయులు, బాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటీసీ వెంకటరావు మృతి

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో ఎంపిటీసీగా పనిచేసిన రేగుల వెంకట్రావు (59) అనారోగ్యంతో ఒంగోలు హాస్పటల్ నందు ఆదివారం మృతి చెందారు. మృతుడు మూడుసార్లు ఎంపిటీసీగా పనిచేశాడు. ఆ కాలంలో అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. తమ్మవరం2 ఎత్తిపోతల పథకానికి అధ్యక్షునిగా ఉంటూ ఆ ప్రాంత గ్రామాల రైతులకు సాగునీరు అందించిన మంచి మనిషిగా పేరు ప్రఖ్యాతలు గడించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తె లండన్‌లో ఉండగా మరో కుమార్తె ఇక్కడే ఉన్నారు. సోమవారం 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు.

రేషన్ పంపిణీలో అవకతవకలను ఉపేక్షించేది లేదు

రేషన్ డీలర్ల సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు అవక తవకలకు పాడుపడితే ఉపేక్షించేది లేదని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక అన్నం సతీష్ ప్రభాకర్ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన రేషన్ డీలర్ల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆలోచన విధానంతో అద్భుతంగా ఆవిష్కృతమైన ప్రజా పంపిణీ వ్యవస్థ అడ్డగోలు అవినీతితో భ్రష్టు పట్టిందని అన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థలోసైతం అవినీతి జరిగితే అంతకుమించిన దౌర్భాగ్యం ఉండదని అన్నారు. ప్రభుత్వం మాత్రమే పారదర్శకంగా ఉంటే సరిపోదని అన్నారు. వ్యవస్థను నడిపే రేషన్ డీలర్లు కూడా నిజాయితీగా ఉండాల్సిన ఆవశ్యకతను

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

గుర్తించాలని కోరారు. అక్రమ మార్గాల్లో రేషన్ బియ్యం తరలిస్తున్నారని అన్నారు. దీన్ని అడ్డుకట్ట వేయకపోతే ప్రజా పంపిణీ వ్యవస్థకు అర్థమే ఉండదని అన్నారు. పేద ప్రజలకు ఉద్దేశించిన ఈ పథకం సక్రమంగా ఆయా వర్గాలకు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యానికి సార్ధకత చేకూరుతుందని అన్నారు. ప్రజా భాగస్వామ్యంతో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా అమలు జరిగేలా ప్రతి రేషన్ డీలర్ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. వినీతికి తావు లేకుండా ఈ వ్యవస్థ పారదర్శకంగా నడిచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వాలని సూచించారు. రేషన్ డీలర్ల వ్యవస్థకు నిర్మాణాత్మకమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా ఖచ్చితమైన ప్రజా పంపిణీ వ్యవస్థకు తమ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి సంపూర్ణ సహకారం అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో రేషన్ డీలర్ల జిల్లా కన్వీనర్ చెరుకూరి వెంకటేశ్వర్లు, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివ నారాయణ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కంటి చూపు పట్ల జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కంటి చూపు పట్ల మరింత జాగ్రత్తలు తీసు కోవాలని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కమ్మ జన సేవ సమితి, పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా కమ్మ జన సేవ సమితి కళ్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం ఆదివారం నిర్వహించారు. ముప్పలనేని మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి గత కొన్నేళ్లుగా ఉచిత వైద్య శిబిరాలకు అన్ని విధాల సహకారం అందిస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి రుగ్మతల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరంలో 200మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి లోపాల అద్దం అమరిక శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. భోజనం, వసతి సౌకర్యం పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సమకూర్చనున్నట్లు తెలిపారు. ప్రయాణ సౌకర్యం ఉచితమని తెలిపారు. వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ బైపిన్ రాహుల్, అబోలి, శంకర్ కంటి ఆస్పత్రి కార్యదర్శి ఆర్ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కె శ్రీనివాసరావు, కోశాధికారి ఇ హరిబాబు, శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలో అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయతో పనిచేస్తే అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ పెనుమాల సుశీల అధ్యక్షత వహించారు. సమస్యలను సమావేశం దృష్టికి ఎంపిటిసిలు, సర్పంచులు తీసుకువచ్చారు. నీటిపారుదల, ఉపాధి హామీ, విద్యుత్తు, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించి సర్పంచులు, ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు అధికారులు వివరణ ఇచ్చారు. వివిధ శాఖల ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రావు నెహ్రూ లక్ష్మీ కుమారి, పీతా వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫరీద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నదిలో ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక విద్యాపల్లి గ్రామానికి చెందిన గార్యాల కోటయ్య (26) అనే అవివాహితుడు లంక గ్రామాల్లో ఓ ఫంక్షన్‌కు హాజరై తన స్నేహితులతో కలిసి కొల్లూరు మండలం జువ్వలపాలెంలో వద్ద కృష్ణా నదిలో స్నానాలకు వెళ్లారు. 8మందితో కలిసి వెళ్లిన కోటయ్య నదిలో ఈతకు వెళ్లి గల్లంతయ్యాడు. గుంటలు తెలియక నదిలో మునిగిపోయాడు. తన తోటి స్నేహితులు గల్లంతైన విషయాన్నీ గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గాజులంక నుండి గజ ఈతగాళ్లను పిలిపించి గాలిస్తున్నారు. యాచూకీ తెలియలేదు. నదికి పోటు వచ్చే సమయం కావడంతో ఒడ్డుకు కొట్టుకు వచ్చే అవకాశం ఉందని, అప్పటి వరకు గాలింపు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - అద్దంకి

రైతులు తాము పండిస్తున్న పంటల్లో చీడపీడల నివారణ కోసం ఎక్కువగా పురుగు మందులు వినియోగిస్తున్నారు. ఈ పురుగు మందులను కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని నిపుణులు, వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. సరైన పద్ధతులను పాటిస్తే తెగుళ్లను, చీడ పీడలను సమర్థవంతంగా కట్టడం చేయవచ్చని చెబుతున్నారు.

మందులను కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఒక మందును పొడి మందంగా, నీటిలో కరిగే ద్రవణంగా గుళికల రూపంలో లభిస్తున్నప్పుడు ఆశించిన పురుగు లేక తీగులను బట్టి పంట దశ నీటి లభ్యత సమస్య తీవ్రతను బట్టి రైతులు తమ పంటకు సంబంధించిన మందులను ఎన్నుకోవాల్సి అవసరం ఉంది. పొడి మందులు ఎక్కువగా గాలిలోకి ఎగిరిపోయి వాతావరణ కాలుష్యం కలిగించవచ్చని, నీటిలో కరిగే పొడిమందులను సరిగ్గా కలియపెట్టినప్పుడు స్ప్రేయర్లు నాజిల్స్ చేరి సరిగ్గా పని చేయడానికి అవకాశం ఉంది. నాసిరకం మందులు ఫార్ములేషన్ ఎక్కువగా చర్మంలో నుంచి శరీరంలో ప్రవేశించే గుణాలు కలిగి ఉంటాయి. అంతే కాకుండా మోతాదు పెరిగినప్పుడు కూడా పంటలపై విష ప్రభావం ఎక్కువగా చూపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సస్యరక్షణ మందుల గుణగణాలపై అవగాహన ఉన్న నమ్మకస్తులైన డీలర్ల దగ్గర మాత్రమే ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఆశించిన తెగులు, పురుగు గుర్తించి దగ్గరలోని వ్యవసాయ అధికారుల సిఫార్సు మేరకు సస్యరక్షణ మందులను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. రైతులు తాము కొన్న పురుగుమందుల వివరాలను పొందుపరిచిన రసీదును తప్పనిసరిగా డీలర్ నుంచి తీసుకోవాలని చెబుతున్నారు. రెండు లేదా మూడు మందులు అందుబాటులో ఉండి ఎన్నుకునే అవకాశం ఉన్నప్పుడు ఆ ముందు విషపూరిత గుణాన్ని బట్టి తక్కువ హాని కలిగించే మందులు ఎన్నుకోవాల్సి ఉంది. మందు ప్యాకింగ్‌పై త్రిభుజాకారంలో వివిధ రంగుల ద్వారా విషపూరిత గుణాన్ని తెలియజేస్తారు. ఇది తప్పనిసరిగా రైతులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎరుపు రంగు త్రిభుజం అంటే అత్యధిక విషపూరితమని, పసుపు రంగు త్రిభుజం ఉంటే అధిక విషపూరితం, నీలిరంగు త్రిభుజం ఉంటే ఒక మోస్తారు విష ప్రభావం, ఆకుపచ్చ రంగు త్రిభుజం ఉంటే కొద్దిపాటి విషపూరితమని రైతులు గుర్తించుకోవాలి. లేబుల్ క్లైమ్‌ను బట్టి మందును ఎన్నుకోవాలంటే ఆ పంటపై ఏ పురుగుకు ఏ తెగులుకు సిఫార్సు చేశారనే మందును వాడాల్సిన అవసరం ఉంది. పొలంలో విష ప్రభావం కోల్పోయిన కొత్త రకాల పురుగు మందులు వాడుకోవాలి. కొనేముందు పురుగు ముందు డబ్బా ప్యాకెట్టు ప్యాకింగ్ గడువు తేదీని చూసి తీసుకోవాలని చెబుతున్నారు.

పిచికారీలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

పంటలను ఆశించే చీడ పీడలు, బ్యాక్టీరియా వైరస్ల కట్టడికి రైతులు పురుగు మందులను పిచికారీ చేస్తూ ఉంటారు. అయితే పిచికారి సమయంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

ఇతర జాగ్రత్తలు తప్పనిసరి

పురుగు మందుల పిచికారి అవసరాన్ని బట్టి తగిన స్ప్రేయర్లు నాజిల్స్ ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది. పురుగు మందులు, తెగుళ్ల మందుల పిచికారికి ఫ్లాట్ఫాన్ నాజిల్ లేదా హాలో కొన్నా నాజిల్‌ను ఉపయోగించాలి. ద్రావణం తయారీకి మంచినీటినే వాడాలి. సిఫార్సు చేసిన మోతాదునే వాడాలి. తక్కువ వాడితే మందు పనిచేయదు. ఎక్కువ వాడితే పురుగు లేదా తెగుళ్లు త్వరగా రోగనిరోధక శక్తిని పెంచుకుంటుంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు, గాలివేగం ఎక్కువగా ఉన్నప్పుడు, మంచు కమ్మినప్పుడు, వర్షం కురిసే ముందు పురుగు మందులు పిచికారి చేయరాదని వ్యవసాయ అధికారులు తెలిపారు. పిచికారి చేశాక కనీసం 6 గంటల వరకు వర్షం కురవదని భావిస్తేనే పిచికారిని చేపట్టాలి. రైతులు సూచనలు పాటించాల్సిన అవసరం ఉంది.

ఎకరానికి కావలసిన ద్రావణాన్ని ఒకేసారి తయారు చేసుకోవాలి. పంపులో నింపే ముందే కలుపుకొని వాడుకోవాలి. మందు మోతాదు కొలవడానికి డబ్బా మూతలు కాకుండా మందు డబ్బుతో ఉంచిన కొలమానికనే వాడాలి. పిచికారి సమయంలో రక్షక దుస్తులు, చేతికి గ్లౌజులు, ముక్కుకి మాస్కు, కళ్ళకు రక్షణ అద్దాలు విధిగా ధరించడం వలన మందు పిచికారీవేసే వ్యక్తి ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ఉంటానికి అవకాశం ఎక్కువగా ఉంది. పురుగు మందును చేతులతో కలపకూడదు. మందు కలపడానికి కర్రను తప్పనిసరిగా ఉపయోగించాలి. పురుగు మందు పిచికారి సమయంలో నీరు త్రాగడం, ఆహారం తినడం, గుట్కా తినడం, పొగతాగడం చేయరాదు. ఆహార పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు, పశుగ్రాస పంటలపై పురుగు మందులు పిచికారి చేస్తే సుమారు 7నుంచి పది రోజులు తర్వాతే వాటిని కోసి మార్కెట్‌కు పంపాలి. వాడిసిన ముందు డబ్బాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా గుంత తవ్వి అందులో పూడ్చి పెట్టాలి.

నేడు దేవరపల్లిలో పెన్షన్ల పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు, మార్టూరు రూరల్

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రతిష్టాత్మకంగా జూలై 1న చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు మండలంలోని దేవరపల్లిలో ప్రారంభించనున్నట్లు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయ ప్రతినిధి తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేయనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో 43,533వేల పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులు చెంతకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం దేశంలో ఇదే తొలిసారి అన్నారు. పెన్షన్ పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏప్రిల్ నెల నుండి పెంచిన పెన్షన్ సొమ్ము రూ.3వేలను, రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచిన పెన్షన్‌తో కలిపి మొదటి నెల రూ.7వేలు అవ్వా, తాతలు, ఇతర లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నిర్ణయంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు. ఎన్టీఆర్ భరోసాతో వేలాది మంది పేద కుటుంబాలకు ఆసరా లభిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీపై అనేక తప్పుడుచారాలు చేసి పెన్షన్ దారులను మానసిక క్షోభకు గురి చేసిందని అన్నారు. వైసిపి మోసకారి పాలనకు చరమగీతం పాడారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ దారులకు రెట్టింపు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఎన్ని ఇబ్బందులెదురైనా మేనిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు అధికారులతో సమన్వయంతో పెన్షన్ పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గాన్ని అని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఏ ఒక్కరి కోసం పెన్షన్ ఆపవద్దని పేర్కొన్నారు.

పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ఇంకొల్లు : పార్టీలకు అతీతంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చే పనిలో భాగంగా ఈనెల 4వేలతో పాటు గడిచిన మూడు నెలలకు ఇస్తామన్న రూ.వెయ్యి అదనపు సొమ్మును కలిపి ఒక్కొక్క పింఛనుదారునికి రూ.7వేలు నేడు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్టిఅర్ భరోసా పింఛన్ అందించనున్నట్లు శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు తెలిపారు. నియోజకవర్గంలో 6 మండలాల్లోని 98పంచాయతీల్లో 45వేల మందికి పింఛను సొమ్ము కుటుంబాలకు ఆసరాగా ఉండే విధంగా అందించనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ విగ్రహ ప్రతిష్టలో కొనసాగుతున్న హైడ్రామా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లిలో తెలుగుదేశం నాయకులు చేతిలో దగ్ధమైన వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించే విషయంలో హైడ్రామా నెలకొంది. దుండగులు దగ్ధం చేసిన విగ్రహం స్థానంలో మరో నూతన విగ్రహాన్ని ఆదివారం ఉదయం ప్రతిష్టించారు. దీనిని శనివారం రాత్రి ప్రతిష్టించాలని వైసిపి ఇన్చార్జ్ వరికుటి అశోక్ బాబు ప్రయత్నం చేసినప్పటికీ సాధ్యం కాలేదు. విగ్రహ నిర్మాణం పూర్తి అయ్యేవరకు తాను మౌన దీక్ష చేపడుతానని భీష్మంచి అంబేద్కర్ విగ్రహం ముందు అశోక్‌బాబు బైఠాయించారు. విగ్రహ నిర్మాణం ఆలస్యం అవుతున్న దృష్ట్యా దీక్ష కొనసాగించడానికి వీలులేదని, విరమించాలని హెచ్చరించారు. అయినప్పటికీ వినకపోవడంతో లాఠీ చార్జ్ చేసి వైసిపి కార్యకర్తలను చల్లా చెదురు చేశారు. దీంతో దీక్షలో ఉన్న అశోక్ బాబును పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి రేపల్లెకు తరలించిన విషయం విధితమే. కానీ పట్టువేడని దీక్షతో అశోక్ బాబు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని మౌన దీక్ష కొనసాగిస్తూనే ఉన్నారు. విగ్రహం ప్రతిష్టించినప్పటికీ తాను వెళ్లి విగ్రహాన్ని చూసిన తర్వాతనే మౌనవ్రతం వీడతానని పట్టు పట్టి తాను నివాసముంటున్న చెరుకుపల్లి గృహంలోనే దీక్ష చేపట్టారు. కానీ విగ్రహ ప్రతిష్ట ప్రాంతమైన అద్దేపల్లికి అశోక్ బాబు వెళ్లడానికి వీలులేదని ఇంటి చుట్టూ పోలీసులు మోహరించి గృహనిర్బంధం చేశారు. ప్రతిష్టించిన విగ్రహాన్ని తానే స్వయంగా వెళ్లి చూసి ఆవిష్కరించేవరకు మౌన దీక్ష వీడేది లేదని భీష్మించారు. ఆయన దీక్షకు మద్దతుగా మాజీ ఎంపీ నందిగం సురేష్ నిలిచారు. విగ్రహ ధ్వంసం విషయం జరుగుతున్న పరిణామాలను మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అశోక్ బాబుతో పాటు ఇతర వైసిపి నాయకులు చేసిన కృషి అద్భుతమని మాజీ ఎంపి సురేష్ పేర్కొన్నారు. అద్దేపల్లి వెళ్లడానికి పోలీసులు అడ్డుగా నిలిపిన దృష్ట్యా ఎలాంటి ఆందోళనకు ఉపక్రమించకుండా దీక్ష విరిమించాలని నందిగం సురేష్ ఒప్పించారు. దీంతో అశోక్ బాబు చెరుకుపల్లిలోనే తన మౌన దీక్ష విరమించారు. వైసిపి జిల్లా కన్వీనర్ వరికుటి అమృతపాణి, భట్టిప్రోలు మండల నాయకులు కౌతరపు పద్మావతి, మాజీ మండల అధ్యక్షులు పడమటి శ్రీనివాసరావు, సిరాజుద్దీన్, కరెంశెట్టి బాలు, కుక్కల భూషణరావు, జోషికాంత్ పాల్గొన్నారు.

మౌన దీక్షలో ఉన్న అశోక్ బాబుకు మద్దతుగా మాజీ ఎంపి సురేష్

పెన్షన్ల పంపిణీలో భాగస్వామ్యం కావాలి

రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

జూలై 1న జరిగే పెన్షన్ల పంపిణీలో సచివాలయ సిబ్బందితో టిడిపి నాయకులు కలిసి వెళ్లాలలని రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రూ.3వేలు పెన్షన్‌ను రూ.4వేలుగా పెంచడంతోపాటు, విభిన్న ప్రతిభావంతులకు రూ.6 వేలకు పెన్షన్ పెంచి వారికి మరింత ధైర్యాన్ని కల్పిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. ఆధ్వ ర్యంలో పెన్షన్ల పంపిణీ అట్టహాసంగా జరుగుతుం దని అన్నారు. ఏప్రిల్ మాసం నుండి పెంచిన పెన్షన్‌ను జూలై 1నుండి అధికా రులు, మండల, టౌన్ టిడిపి అధ్య క్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జులు, ఇతర పదవుల్లో ఉన్న నాయకులు ఇంటింటికీ వెళ్ళీ పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రెసిడెంట్లు, పంచాయతీ ప్రెసిడెంట్లు ఉదయం 6 గంటల నుండే పెన్షన్లు పంపిణీ చేసి ఆ చిత్రాలను టిడిపి కార్యాలయాలకు, సోషల్ మీడియాలో పోస్టులు చేయాలని టిడిపి నేతలను ఆదేశించారు. మండలం పేటేరు, రేపల్లె టౌన్ 13వ వార్డు, నిజాంపట్నం జల్సా బజార్, నగరం మండలం చినమట్లపూడి, చెరుకుపల్లి మండలం నడింపల్లి లో జరుగు పెన్షన్లు పంపిణీలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారని తెలిపారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్

శంకరాపురం ఘటనలో ఎనిమిది మందికి రిమాండ్

ప్రజాశక్తి అద్దంకి

ముండ్లమూరు మండలం శంకరాపురం గ్రామానికి చెందిన టిడిపి వర్గీయులు కొద్దిరోజుల క్రిందట ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఒక వర్గానికి చెందిన పలువురికి తీవ్ర గాయాలు కావడంతో వారంతా వివిధ పట్టణాల్లో వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రత్న కుమారి నిందితులపై కేసు నమోదు చేసి శనివారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం ఉదయం కోర్టు భవనాల సముదాయంలో 8 మంది ముద్దాయిలను న్యాయమూర్తి ముందు హాజరపచ్చగా వారికి 14 రోజులు రిమాండ్ విధించారు. రిమాండ్ కు ఒంగోలు తరలించారు.

కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని వేలమూరిపాడు రోడ్డులోని జగనన్న కాలనీలో నియోజక వర్గంలో గత సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మందా శ్రీనివాసరావు ఆదివారం పర్యటించారు. ఈ కాలనీలో అరకొరకగా నిర్మాణాలు జరుపుకుని నివాసం ఉంటున్న ప్రజలను ప్రస్తుత కాలనీ జరిగిన, జరుగుతున్న పరిణా మాలను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం చేయాలని పనులు చేపట్టా రు. పట్టణంలో గత ప్రభుత్వ హయాం లో గుర్తించిన ఇల్లు లేని నిరుపేదలకు వేలమూరిపాడు, నాగులపాడు, బొమ్మ నంపాడు రోడ్లలో ప్రైవేటు వ్యక్తుల భూములను కొనుగోలు చేసి లబ్ధిదా రుడుకు ఒకటిన్నర సెంటు స్థలం కేటా యించి ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. అయితే ఆ ఇళ్ల నిర్మాణాల్లో ప్రభుత్వ లబ్దిదారులకు రూ.1.80 లక్షలు హౌసింగ్ శాఖ నుండి విడతలవారీగా మంజూరు చేసి ఆ విడతలో పూర్తిగా లబ్దిదారునికి నగదు జమ చేసింది. లబ్దిదారులకు ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం లేక, లబ్ధిదారులు ఆర్థికం గా వెసులు బాటు లేని కారణంగా కొందరు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి అసంపూర్తిగా నిర్మాణాలను చేయలేక పోయారు. కాలనీలో రోడ్లను, విద్యుత్ సౌకర్యాలను ప్రభుత్వమే చేపట్టాల్సింది. కాలనీల అభివృద్ధిలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం హడా వుడు చేసి లబ్దిదా రులపై వత్తిడి పెంచి గుత్తేదారులు నుండి ప్రభుత్వం అందించే పరిహారంతో నిర్మాణాలు చేపడతామని మభ్యపెట్టి లబ్దిదారులను కొంత మేరకు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టినా అవి కూడా అసంపూర్తిగా నే మిగిలి పోయాయి. ఈ ప్రభుత్వ హయాంలో నైనా లబ్దిదారులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి, కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించి పూర్తి చేసిన ఇళ్ళను

జగనన్న కాలనీలో అద్వాన్నంగా రోడ్లు

భాస్కరరావు సన్మానిస్తున్న సిఐటియు నాయకులు

కండక్టర్ భాస్కరరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

ఎపీఎస్ఆర్టీసీలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఎలాంటి రిమార్కులు లేకుండా ఉత్తమ సేవలు అందించిన కండక్టర్ భాస్కరరావు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు భాస్కరరావు ఎపీఎస్ ఆర్టీసీలో కండక్టర్‌గా 35ఏళ్ల విధులు నిర్వహించాడని అన్నారు. ఆయన మొదటినుండి వామపక్ష భావాలతో ఉండి ఆర్టీసీలో చేరినప్పటి నుండి సిఐటియు అనుబంధ సంస్థ ఎస్‌డబ్ల్యుఎఫ్‌లో క్రియాశీలకంగా పని చేశారని అన్నారు. ఆయన సర్వీసు ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేయడం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ప్రజా సంఘాలకు తోడ్పడుతూ ఆరోగ్య జీవించాలని కోరారు. ఉద్యోగ విరమణ సందర్భంగా భాస్కరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ డిపో మేనేజర్, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ సీనియర్ నాయకులు బొమ్మిడి శ్రీనివాసరావు, డిపో కమిటీ అధ్యక్షులు బికె రెడ్డి, భాష, రాంబాబు, జయరావు లతోపాటుగా సిఐటి నాయకులు ఎన్ బాబురావు, పి కొండయ్య, ఏం వసంతరావు, డి నారపరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తూనుగుంట్ల సాయిబాబా

రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లి దళితవాడలో జరిగిన టిడిపి జెండా దిమ్మె పగలకొట్టడం, వైఎస్ఆర్ విగ్రహాన్ని తగలబెట్టిన ఘటనలో వైసిపి ఇన్చార్జి వరికుటి అశోక్ బాబు ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యాఖ్యలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తీవ్రంగా ఖండించారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు ఘటనలపై విచారించి బాధ్యులైన వారిని గుర్తించి తగిన శిక్షలు విధించాల్సి ఉండగా అందుకు భిన్నంగా అశోక్ బాబు శనివారం రాత్రి ఈ ఘటనకు సాయిబాబా బాధ్యుడని అతని ఇంటికి వెళ్లి అడుగుదాం మీరు వస్తారా? రారా? అంటూ ప్రజలను వ్యాఖ్యానించటం సరైనది కాదన్నారు. తెలుగుదేశం అధికారం చేపట్టి 10రోజులైందని అన్నారు. అధికారం కోల్పోయామనే భావనతో వైసిపి నాయకులు తట్టుకోలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తాను గత 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ ఇలాంటి ఘటనలు జరగలేదని అన్నారు. ఇప్పుడే ఎందుకు జరిగాయని ఆయన ప్రశ్నించారు. కనీసం ఎక్కడ వార్డు మెంబర్‌గా కూడా గెలవని అశోక్ బాబు ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. జరిగిన ఘటనపై కేసులు నమోదై ఉన్నాయని, వాటిని విచారించి బాధ్యులపై చర్యలు పోలీసులు తీసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, ఎడ్ల జయశీలరావు, కంభం సుధీర్, రాయన్న ప్రసాదరావు పాల్గొన్నారు.

4న దేశవ్యాప్త విద్యా సంస్థల

బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ ఈనెల 4న నిర్వహిస్తున్న దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బంద్‌కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్. పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్. ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి బండి వీరా స్వామి, పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా ఉంటాం

- ఎవరినీ ఇబ్బంది పెట్టం
- అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు
- మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

కార్యకర్తలకు అండగా ఉంటామని, అందరూ టిడిపి ఓట్లు వేశారని, ఎవరినీ ఇబ్బంది పెట్టమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ దివ్యాంగుల మరియు వద్దుల సంక్షేమం, సచివాలయ గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. టిడిపి కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను నాలుగు సార్లు పోటీ చేస్తే ప్రజలు తనను మూడు సార్లు గెలిపించినట్లు తెలిపారు. వరుసగా మూడు సార్లు విజయం సాధించడంతో చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో తనకు మంత్రి పదవి దక్కినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ గెలిచిన దామచర్ల ఆంజనేయులు మంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. ఆ తరువాత తాను మంత్రిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తాను మంత్రిగా వివిధ కార్యక్రమాల నేపథ్యంలో బయట ఉంటే దామచర్ల సత్య, దామచర్ల పూర్ణచంద్రరావు నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని దామచర్ల కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు సోమవారం నుంచి ఇంటి వద్దే లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. పింఛన్ల విషయంలో ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అభివద్ధి సంక్షేమమే ధ్యేయంగా అందరూ పనిచేయాలన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మించాల బ్రహ్మయ్య, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, సన్నెబోయిన శ్రీనివాసులునాయుడు, నక్కా బ్రహ్మేశ్వరరావు, మందలపు గాంధీచౌదరి, చిగురుపాటి శేషగిరి, షేక్ సంధాని బాషా, పాకల సర్పంచి సైకం చంద్రశేఖర్, సుదర్శి ప్రసాదరావు, దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. స్థానిక కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే సోమవారం అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఎన్‌పితో మాట్లాడి టిడిపి కార్యకర్తలపై ఉన్న తప్పుడు కేసులను ఎత్తివేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొండపి రోడ్డులో త్వరలో అన్న క్యాంటిన్‌ను ప్రారంభించనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, తెలుగు మహిళ శ్రీదేవి, తోకల భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - చీరాల

గంజాయి మూకలు,కామాంధుల చేతిలో అత్యాచారం, హత్యకు గురైన యువతి సుచరిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని హైకోర్టు న్యాయ వాది వైకే కోరారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఈపూరిపాలెంలో సుచరిత కేసును సత్వరమే పరిష్కరించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆదివారం సభ నిర్వహించారు. సభలో హైమా హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి వెంకటేశ్వర్లు, మాజీ ఐఎఎస్ ప్రభాకర్, చుండూరు వాసు, కొండయ్య,మేడా వెంకటరావు, శీలం వెంకటేశ్వర్లు, దేవన వీర నాగేశ్వరరావు. పద్మిని అండగుండ నారాయణ, సిపిఎం నాయకులు బాబూరావు, శామ్యూల్ దామర్ల శ్రీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జాతీయ వైద్యుల దినోత్సవ ప్రత్యేకం
బాపట్ల జిల్లా | 8 పేజీలు | సోమవారం 1-7-2024 | advt feature

గ్రామీణ ప్రాంత ప్రజలకూ..

మెరుగైన వైద్యసేవలు..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా తగిన కార్యాచరణ ప్రణాళికతో తమ వంతు కృషి చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మట్లాడారు. గ్రామీణ ప్రాంత గర్భిణులకు వైద్యసేవలు అందించే చర్యల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచే చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు అనుగుణంగా గర్భిణులకు మెరుగైన సేవలు అందిస్తూ.. పిహెచ్‌సిల్లో తగిన వైద్య పరికరాలు, సిబ్బంది నియామకం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎవరైనా గర్భిణీకి డెలివరీ విషయంలో ఇబ్బంది ఏర్పడితే ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

జిల్లాలోని 25 మండలాల పరిధిలో 43 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 12 అర్బన్ హెల్త్ సెంటర్లు, 8 హెల్త్ కమ్యూనిటీ సెంటర్లు, 364 హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల ద్వారా ఉత్తమమైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ విజయమ్మ చెప్పారు. జిల్లాలో మండలానికి ఒకటి ▶ 2లో

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...
ఫోకస్ కంటి హాస్పిటల్
రేపల్లె క్వాలిఫైడ్ డాక్టర్స్ కలిగిన కంటి హాస్పిటల్....
నాగరాజు గారి హాస్పటల్‌ని ఫోకస్ కంటి హాస్పటల్‌గా మార్చబడినది.
ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు చేయబడును.
Dr. R. Akhila
MBBS, MS Gold Medalist
(Cataract surgeon)

మా వద్ద అందుబాటులో వున్న సేవలు
- కంప్యూటర్ ద్వారా కళ్ళజోడు పరీక్షలు
- కలర్ విజన్ పరీక్షలు
- కంటి నరాల పరీక్షలు
- కంటి శుక్లాల నిర్ధారణ పరీక్షలు
- కంటి శుక్ల శస్త్ర చికిత్సలు (లేజర్ పద్ధతి) కుట్టు, కట్టు లేకుండ
- నల్లగుడ్డు పైన పొర ఆపరేషన్
- కళ్ళజోడు వాడకుండ లాసిక్ ఆపరేషన్
- అవసరమైన వారికి అతి తక్కువ ధరలో కళ్ళజోడు
- మరియు కళ్ళఅద్దాలు లభించును.

డోర్. నెం. 10-14-66, పాత స్టేట్ బ్యాంక్ ఎదురుగా, మేకావారివీధి, రేపల్లె, బాపట్ల జిల్లా - 522265
08648-294823, సెల్ : 8886859595

In Memory of Amma
Dr. Lakshmi Kanthamma Garu

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
- హెల్మెట్ ధరించండి
- ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.
- ప్రమాదాల బారిన పడకండి
- సురక్షిత ప్రయాణం కొనసాగించండి

ప్రాణ దాతలైన వైద్యులను గౌరవిద్దాం...
జాతీయ వైద్యుల దినోత్సవం సంద్భంగా
వైదులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
24/7 Emergency Services

విజయ హాస్పిటల్
ప్రసూతి & జనరల్
24 గం॥ లు అత్యవసర కేసులు చూడబడును.
24 గం॥ లు డాక్టర్స్ అందుబాటులో ఉందురు.
VIJAYA HOSPITAL
MATERNITY & GENERAL



BAPATLA CT & MRI SCANS
Near old Bustand, Bapatla,
Cell: 63057 01665, 63053 69070

HAPPY Doctor's day
"డాక్టర్స్‌డే" శుభాకాంక్షలు
ఐకాన్ హాస్పిటల్
జనరల్ ఫిజిషియన్ అందుబాటులో గలరు
ప్రకాశం జిల్లాలోనే విశిష్ట వైద్య సేవలందిస్తూ...
"ఆరోగ్య ప్రదాయినిగా" ఖ్యాతిగాంచిన

డా.శ్రీనివాసరెడ్డి దాట్ల
DNB - Orthopedics/Orthopedic Surgery, MBBS
Spine Surgeon (Ortho), Orthopedist
న్యూరో & స్పైన్స్ మేజర్ సర్జరీస్ కీ హోల్స్ & సర్జన్

డా.యస్.నాగశ్రీకాంత్
DNB - General Surgery, MCH Plastic Surgery
ప్లాస్టిక్ మరియు గాస్మెటిక్ సర్జన్

డా.సందీప్.పి
MD(Psychaitry) Vizag KGH
నరములు మరియు మానసిక వైద్య నిపుణలు

డా.మల్లిపెద్ది శరత్
M.D.(General) D.M (Neurology)
మెదడు మరియు నరముల వైద్య నిపుణలు

డా.శంకర్‌శెట్టి కొండలరావు
M.B.B.S, DNB,M.Ch.(Ortho)
Knee & Hip Joint Replacement, Keyhole
& Spine Surgeon
మోకాళ్ళ మార్పిడి, తుంటి మార్పిడి, వెన్నెముక సర్జరీ వైద్య నిపుణలు

అంబులెన్స్ సౌకర్యం కలదు

మసీదు సెంటర్, చీరాల - 523 155 ఫోన్: 08594 - 239239 , 949 096 4131

24/7 SERVICE
1. యాక్సిడెంట్ మరియు ఎమర్జెన్సీ
2. ఎనస్థీషియాలజి
3. కార్డియాలజి
4. డెర్మటాలజి & కాస్మటాలజి
5. డయాబెటాలజి & ఎండోక్రైనాలజి
6. న్యూరాలజి
7. ఫిజియోథెరపి
8. ప్లాస్టిక్ సర్జరి
9. పల్మనాలజి
10. ఆర్థోపెడిక్ - ట్రామా
11. ఆర్థోప్లాస్టీ & ఆర్థోస్కోపి
12. సైకియాట్రీ & క్లినికల్ సైకియాట్రీ
13. స్పైన్ సర్జరి
14. కీహోల్ సర్జరీ & తుంటి మార్పిడి
15. 24 /7 మెడికల్ షాపు (ఫార్మసి)
16. 24 గం॥లు ఐ.సి.యు
17. వార్మర్స్ వెంటిలేటర్
18. డిజిటల్ ఎక్సరే & అడ్వాన్స్ క్లినిక్ ల్యాబ్
19. సెంట్రల్ ఆక్సిజన్
20. సౌకర్యవంతమైన సింగిల్ షేరింగ్
21. రూములు మరియు జనరల్ వార్డు
అనుభజ్ఞులైన డాక్టర్లు మరియు నర్సులు

గ్రామీణ ప్రాంత ప్రజలకూ మెరుగైన వైద్యసేవలు

(మొదటిపేజీ తరువాయి)

చొప్పున 104 వాహనాలు 25 ఉన్నాయి. ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో భాగంగా స్థానిక పిహెచ్‌సిలో ఉన్న ఇద్దరు వైద్యుల్లో ఒకరు 104 వాహనంలో వెళుతూ వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. మహిళ గర్భం దాల్చిన 12 వారాలలోనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో పేరు నమోదు చేసి, గర్భిణీల పూర్తి ఆరోగ్యంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్లలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గర్భిణీల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. గర్భిణీల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా వారికి ఏఎన్ఎంలు, ఆశాలతో వారికి సలహాలతో పాటు యోగా చేయించడం వంటివి చేపట్టి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీంతో పాటు గర్భిణీలకు మధుమేహం, హైపర్ టెన్షన్, బిపి వంటి పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించి.. ఏమైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటే ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు.

తల్లి, బిడ్డ ఆరోగ్యంతోనే దేశ భవిష్యత్తు

తల్లి, బిడ్డ ఆరోగ్యంతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందన్న అంశాన్ని గుర్తించి ప్రత్యేకంగా గర్భిణీల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు డిఎంహెచ్ఒ చెప్పారు. జిల్లాలో గర్భిణీల అబార్షన్ రేటు తగ్గించడానికి ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేశామన్నారు. వెటర్నరీ డెత్ రివ్యూ కమిటీ ద్వారా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితులను దష్టిలో ఉంచుకొని అబార్షన్ చేయాలా.. వద్దా అనే అంశాన్ని ఈ కమిటీ నిర్ధారిస్తుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు ఆహారపు అలవాట్ల కారణంగా క్యాన్సర్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో వాటిని దష్టిలో ఉంచుకొని క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమాలను జిల్లాలోని బాపట్ల, చీరాల ఏరియా వైద్యశాలలో నిర్వహిస్తున్నామన్నారు. బాపట్లలో 40 మంది, చీరాలలో 80 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది శిక్షణ పొందుతున్నారని తెలిపారు.

డయేరియా వ్యాప్తి నిర్మూలనా చర్యలు

డయేరియా వ్యాప్తిని నిర్మూలన కోసం ప్రజలకు తగిన అవగాహన కల్పించే చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా సోకి ప్రతి ఏటా 5.8 శాతం మతి చెందుతున్నట్లు తెలిపారు. గతేడాది జిల్లాలో 175 కేసులు నమోదయ్యాయన్నారు. జిల్లాలో 1.16 లక్షల మంది చిన్నారులు ఉన్నారని, వారి కోసం ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జూలై 1 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు విస్తతంగా చేపడుతున్నామన్నారు. జూలై 15 నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఆరోగ్య సమితి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. శివారు కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దష్టి సారించనున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేసి దోమల, లార్వాల నివారణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నివారణలో భాగంగా కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ల ద్వారా తగిన ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లపై నిఘా

క్లినికల్ ల్యాబ్ రిజిస్ట్రేషన్‌ల కోసం అన్ని నిబంధనల ప్రకారం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. ల్యాబ్ ధ్రువీకరణ సర్టిఫికెట్ పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకునే విధానం కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గతంలో మాన్యువల్ విధానంతో ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేది. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉంటేనే క్లినికల్ లాబ్‌ల రిజిస్ట్రేషన్ జరుగుతాయన్నారు. నిబంధనలో ఏ ఒక్కటి లేకపోయినా రిజిస్ట్రేషన్లు జరగవని డాక్టర్ విజయమ్మ తెలిపారు. చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి ఆడబిడ్డలను అర్ధాంతరంగా కడతేరుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెట్టామన్నారు. ఆడపిల్ల అయితే స్కానింగ్ ద్వారా తెలుసుకుని అబార్షన్లు చేయిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటివి జరుగకుండా స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టడం, ఆకస్మిక తనిఖీలు చేయడం, డెకాయ్ ఆపరేషన్లు జరపడం చేస్తున్నామన్నారు.

కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు రంగనాథ్ తన్నీరు

ప్రజాశక్తి-రేపల్లె

మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధుల కంటే కీళ్లనొప్పుల బారినపడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోందని, దీనికి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రంగనాథ్ తన్నీరు అన్నారు. పట్టణంలోని పల్స్ హాస్పిటల్ ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రంగనాథ్ తన్నీరు డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర సమస్యకూ దారి తీస్తాయన్నారు. సాధారణ కీళ్ల నొప్పుల్లో కీళ్లవాతం, కీళ్ల స్వరూపాన్ని క్రమంగా మార్చేస్తూ.. చివరికి వాటిని కట్టిపడేసే అరుగుదల, వెన్నుముకను గడకర్రలా మార్చే సమస్య వంటి వ్యాధులను గుర్తించడం కీలకమన్నారు. ఈ సమస్యలు మహిళల్లో ఎక్కువగా చూస్తున్నామన్నారు. నొప్పులు ఇతర అవయవాలపైనా ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఎలైన్మెన్ సర్జరీలు ఎక్కువగా చిన్న వయసు వారికి, చిన్న వయసులోనే ఎముకల అరుగుదలకు గురైన వారికి చేస్తారని చెప్పారు. చిన్నపిల్లల్లో దొడ్డికాళ్లున్న వారిలో మోకాళ్ల అరుగుదల ఎక్కువగా ఉంటుందని, దానివలన వారిలో మోకాళ్ల నొప్పులు రావడం ప్రారంభమవుతుందన్నారు. వాళ్లకి ఎలైన్మెంట్ ఆపరేషన్ ద్వారా ఎముక అమరికను అరుగుదలకు గురవుతున్న స్థానం నుంచి మోకాళ్లపై బరువు తక్కువగా పడే స్థితికి ఎముకను మార్చుతారని పేర్కొన్నారు. దొడ్డి కాళ్ల నుంచి సర్జరీ అయిన తర్వాత సహజంగా తమ కార్యకలాపాలు చేసుకోవటానికి, చక్కగా కూర్చోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే మోకాళ్లపై బరువు తగ్గి అరుగుదలకు గురికాకుండా ఉంటాయన్నారు. ఈ విధానాన్ని ఎలైన్మెంట్ సర్జరీ అంటారని, 45 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషులు విటమిన్-డి, థైరాయిడ్ బీఎండీ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ధూమపానం, మద్యపానం మానేయాలన్నారు. పోషకాహారం తీసుకోవాలన్నారు. సూర్యరశ్మి తగిలేలా రోజూ కాసేపు ఎండలో కూర్చోవాలని, సైక్లింగ్, స్విమ్మింగ్ చేస్తే మంచిదని పేర్కొన్నారు. మహిళలు చిన్న చిన్న సమస్యలకే హిస్టరెక్టమీ ఆపరేషన్ల వల్ల భవిష్యత్తో ఎముకలు బలహీనమయ్యే అవకాశముందన్నారు. వెన్నుపూస జారిపోయి 'స్పాండిలోలిస్తిసిస్' కాళ్లలో తిమ్మిర్లు వచ్చి నడవలేకపోవడం వంటి సమస్య ఉన్నవారికే వాస్తవంగా ఆపరేషన్ అవసరమవుతుందన్నారు. ఒట్టి నడుంనొప్పి ఉన్న వారికి ఆపరేషన్ అవసరం లేదన్నారు. తీర ప్రాంతం రేపల్లెలో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే పల్స్ హాస్పటల్ లక్ష్యమన్నారు.

చెడు అలవాట్లతో

కంటి చూపుపై ప్రభావం

ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ అఖిల

ప్రజాశక్తి-రేపల్లె

రోజూవారీ అలవాట్లతో కంటిచూపు మందగిస్తుంది. అందుకే కళ్లను జాగ్రత్తగా చూసుకోవడం మన బాధ్యత. కళ్లు ఆరోగ్యంగా ఉంటే చూపు స్పష్టంగా ఉంటుంది. అయితే చాలామంది కళ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. కంటి చూపు మందగించడానికి ఎన్నో రకాల కారణాలు ఉంటాయి. కొన్ని చెడు అలవాట్లు కూడా కంటి చూపుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ అఖిల చెబుతున్నారు. కంటి సమస్య రాగానే కళ్ల జోడు, ఇతర చికిత్సలను ఉపయోగిస్తుంటాము. అయితే కంటి సమస్యలు తలెత్తకముందే కొన్ని అలవాట్లను మార్చుకోవడం మంచిదంటున్నారు డాక్టర్ అఖిల.

పట్టణంలో ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్స్‌లో పరికరాలతో కంటి పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు చేయబడతాయని డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎస్.దిలీప్‌కుమార్ తెలిపారు. నేత్ర వైద్య సంరక్షణ యొక్క ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ విభాగంలో ఉత్తమ నేత్ర వైద్యులు బలమైన మరియు అధునాతన శస్త్రచికిత్స, పునర్నిర్మాణ పద్ధతులను అందిస్తున్నామన్నారు. నిపుణులైన కంటి నిపుణులు వారి మిశ్రమ నైపుణ్యాన్ని సమగ్రపరచడం, పరపతిని ఉపయోగించడం ద్వారా అన్ని రకాల కంటి సమస్యలకు రోగి-కేంద్రీకృత నిర్వహణను అందించడానికి మల్టీ డిసిప్లినరీ బృందంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరికరాలు, సాంకేతికతలు మరియు అధునాతన విధానాల ద్వారా అత్యంత సమర్థవంతమైన కంటి సర్జన్ల బృందం తీర ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. వయస్సు పెరిగే కొద్దీ వృద్ధాప్య సంబంధిత వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయన్నారు. వృద్ధులైన భారతీయ జనాభాకు కూడా నేత్ర వైద్య సంరక్షణ చాలా ముఖ్యమైనదన్నారు. ఫోకస్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్ మరియు అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులు చిన్నవయస్సులోనే అన్ని రకాల కంటి వ్యాధులను విజయవంతంగా నిర్ధారిస్తారని తెలిపారు. ముందుగా గుర్తించినట్లయితే.. కంటి వ్యాధులను సమర్థవంతంగా చికిత్స చేయవచ్చునని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.అఖిల తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో శుక్లము ఆపరేషన్ చేసి.. కంటిలో అద్దం అమరుస్తామని తెలిపారు. పిల్లలు, పెద్దలలో కంటి చూపు తగ్గిన వారికి కంప్యూటర్ ద్వారా పరీక్షించి అవసరమైన వారికి కళ్లజోడు ఇస్తామన్నారు. పిల్లలకు పుట్టుకతో వచ్చిన కంటి సమస్యలకు వైద్యం చేసి కళ్లజోడు అవసరం లేకుండా కాంటాక్ట్ లెన్సులు అమరుస్తామన్నారు. కంటిపై వచ్చే పొర ఆపరేషన్ నిర్వహించి మరలా రాకుండా గ్రాఫ్ చేస్తామని, కంటి రెప్పలో వాపు, గడ్డలకు సరైన చికిత్స చేస్తామన్నారు. మెల్ల కన్ను ఆపరేషన్, నీటి కాసులకు పరీక్షలు చికిత్స అందిస్తామని తెలిపారు. షుగర్ రోగులకు రెటీనా (కంటి నరం) పరీక్షలు, చికిత్స చేస్తామన్నారు. శుక్లము ఆపరేషన్ చేశాక వచ్చే కంటి లోపలి పొరను లేజర్ చికిత్సతో తొలగిస్తామని తెలిపారు. తమ రోగులకు సమగ్ర కంటి సంరక్షణ సేవలను అందించడానికి నేత్ర వైద్య నిపుణులు, ఆప్టోమెట్రిస్ట్‌లు, ఆప్టిషియన్స్ ఆప్తాల్మిక్ టెక్నీషియన్‌లు, ఆప్తాల్మిక్ రిజిస్టర్డ్ నర్సు, ఆప్తాల్మిక్ ఫోటోగ్రాఫర్ మరియు ఆప్తాల్మిక్ మెడికల్ అసిస్టెంట్లు కలిసి పనిచేస్తారని పేర్కొన్నారు.

మోడువారే జ్ఞాపకం

ఆల్జీమర్స్..

వృద్ధులకు శాపం

మనిషంటేనే జ్ఞాపకాల గని. మనం మాట్లాడే ప్రతి మాట, వేసే ప్రతి అడుగు.. ఒక్కటేమిటి చేసే పనులన్నీ జ్ఞాపకాలతో ముడిపడినవే. ఇవి తుడిచిపెట్టుకుపోతే మనిషి ఉన్నా లేనట్టే. ఏదీ గుర్తుండదు. ఎవరినీ పోల్చుకోలేం. చివరికి మనల్ని మనమే మరచిపోతాం! డిమెన్షియా, అల్జీమర్స్ సరిగ్గా ఈ జ్ఞాపకాల మీదే దాడి చేస్తాయి. మన ఆలోచన, ప్రవర్తనలనూ దెబ్బతీస్తాయి. రోజువారీ పనులపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. డిమెన్షియా రకాల్లో తరచుగా కనబడేది అల్జీమర్సే. ఇది సాధారణంగా 65 ఏళ్ల తర్వాత వస్తుంటుంది. మనదేశంలో సుమారు 41 లక్షల మంది డిమెన్షియాతో బాధపడుతున్నారని అంచనా. నిపుణుల సంరక్షణలో డిమెన్షియా బాధితులను కనిపెట్టుకుని చూసే కేంద్రాల అవ సరం పెరుగుతోంది. దీంతో కుటుంబసభ్యులు కొంత నిశ్చింతగా ఉండటంతో పాటు రోజులో కొంత సేపయినా తమ పనులు చేసుకోవటానికి వెసులుబాటు లభిస్తుంది. అందువల్ల దీని తొలి (మైల్డ్), మధ్యస్థ (మోడరేట్), చివరి (సివియర్) దశల్లో కనబడే లక్షణాలపై ఓ కన్నేయటం మంచిది. ఈ వ్యాధి పట్ల అవగాహన ఉంటే వచ్చిన వారిని కనిపెట్టుకుంటానికి అవకాశం ఉంటుంది.

తొలిదశ : డిమెన్షియా తొలిదశను చాలామంది వయసు మీద పడుతుండటంతో వచ్చే మార్పనే అనుకుంటుంటారు. కొన్నిసార్లు డాక్టర్లు కూడా ఇలాగే భావిస్తుంటారు.

లక్షణాలు : జ్ఞాపకశక్తి తగ్గటం, పదాలు తడబడటం, టైం గుర్తించటంలో ఇబ్బంది, తెలిసిన ప్రాంతాల్లోనూ దారి మరచిపోతుండటం, కాస్త క్లిష్టమైన పనులను సరిగా చేయలేకపోవటం, ప్రవర్తన, మూడ్ మారిపోవటం, డబ్బులు లెక్కపెట్టటం, ఇవ్వటం, తీసుకోవటంలో పొరబడటం

మధ్య దశ : ఇది ఎక్కువకాలం కొనసాగే దశ. సమస్య ముదురుతున్నకొద్దీ మరింత జాగ్రత్తగా కనిపెట్టుకోవాల్సిన అవసరముంటుంది..

లక్షణాలు: గతంలో తమకు ఎదురైన అనుభవాలనూ మరచిపోవటం, స్తబ్ధుగా ఉండటం, నలుగురితో కలవటానికి ఇష్టపడకపోవటం, సొంత చిరునామా, టెలిఫోన్ నంబర్లను గుర్తుతెచ్చుకోలేకపోవటం, ఎక్కడు న్నామో, తేదీ ఏంటో, టైమెంతయ్యిందో తెలియక తికమకపడటం, చిరాకు, కోపం, అనూహ్యంగా ప్రవర్తించటం , వ్యక్తిగత శుభ్రతపై ఆసక్తి తగ్గటం, సరకులు కొనుక్కు రావటం వంటి పనుల్లో ఇబ్బంది, కొందరిలో మల, మూత్ర విసర్జనపై పట్టుతప్పటం, ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లటం, తప్పిపోయే ముప్పు పెరగటం

చివరిదశ : ప్రతి పనికీ ఇతరుల మీద ఆధారపడటం, బద్ధకం ఎక్కువవుతుంది. డిమెన్షియా ఇబ్బందులు స్పష్టంగా కనబడటం మొదలవుతుంది.

లక్షణాలు : పరిచయమున్నవారినీ, తెలిసిన వస్తువులనూ పోల్చుకోలేకపోవటం, ఎక్కడున్నారో? టైం ఎంతయ్యిందో? అసలే గుర్తించలేకపోవటం , ప్రతి పనికీ ఇతరుల మీద ఆధారపడుతుండటం, చుట్టుపక్కల పరిసరాలను, పరిస్థితులను పసిగట్టలేకపోవటం, ఎక్కడికీ వెళ్లటానికి ఇష్టపడకపోవటం , నడకలో మార్పులు, ముద్ద సరిగా మింగలేకపోవటం, తరచుగా ఇన్‌ఫెక్షన్లు.. ముఖ్యంగా న్యుమోనియో రావటం

వెల్లటూరు వైద్యశాలకు అవార్డులు

డాక్టర్ రామలక్ష్మి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణలో వైద్యుల పాత్ర అత్యంత కీలక మైందని పిహెచ్‌సి వైద్యశాలల్లో పనిచేసే డాక్టర్లు అంకితభావంతో పనిచేస్తే ప్రజల మన్న నలు పొందటమే కాక ప్రభుత్వం ద్వారా కూడా ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. వైద్యాధికారిణి డాక్టర్ రామలక్ష్మి ఐదేళ్ల క్రితం వెల్లటూరు వైద్యశాలకు వచ్చి అప్పటి నుండి అంకితభావం తో పనిచేశారు. వెల్లటూరు పిహెచ్‌సి పరిధిలో వెల్లటూరు, పెద్దపులివరు, గోరిగపూడి, ఓలేరు, పెదలంక, చింతమోటు, కొల్లూరు మండలం లోని జువ్వలపాలెం, తిప్పలకట్ట పోతార్లంక, దోనేపూడి వరకు వైద్య సేవలు అందించారు. రామలక్ష్మి ఉదయం 10 గంటలకే వైద్యశాలకు హాజరై సాయంత్రం 4 గంటల వరకు వైద్యశాల్లోనే ఉండి చికిత్సలు అందిస్తూ ఉంటూరు. వైద్య సిబ్బందితో పాటు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో నిరంతరం ప్రజల్లో ఉండి వైద్య సేవలు అందించే విధంగా కషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కరోనా సమయం లోనే కాక అధిక వర్షాలకు బ్యాక్టీరియా వైరస్ వ్యాప్తి చెంది ప్రజలకు విష జ్వరాలు సంక్ర మించిన సమయంలో పగలు, రాత్రి ప్రజలలోనే ఉంటూ వ్యాధులను అదుపులోకి తీసుకొచ్చేంత వరకు చేసిన కృషితో ఆమెకు ప్రత్యేక గుర్తింపు లభించింది. వర్షాలు పడే సమయంలో ప్రజలకు వ్యాపించే వివిధ రకాల జ్వరాలు, వ్యాధులకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అదుపులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇటీవల పెదపులివారు పంచాయతీ పరిధిలోని అక్కివారిపాలెం గ్రామంలో భూగర్భజలాల్లో వచ్చిన మార్పు కారణంగా గ్రామస్తులకు అతిసార వ్యాధి లక్షణాలు కనిపించడంతో యుద్ధ ప్రాతిపదికన ఆ గ్రామంలో సుమారు పది రోజులకుపైగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి.. వ్యాధిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ఆమె విశేషకషి చేశారు. ఆమె ఇక్కడే ఉంటే ఈ వైద్యశాల ఇంకా అభివృద్ధి చెందే అవకాశముందని ప్రజలంటున్నారు.

తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం

ప్రముఖ వైద్యులు ఏవి.సుబ్బారావు

ప్రజాశక్తి-రేపల్లె

వైద్యం వ్యాపారంగా మారి పోయింది. ఆస్పత్రుల్లో చేరితే లక్షల్లో ఖర్చవుతోంది. కొన్ని సందర్భాల్లో ఆస్తులు అమ్ముకొని ఆస్పత్రి బిల్లులు కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఓ ఆస్పత్రి అతి తక్కువ ధరకు వైద్యం అందిస్తోంది. పట్టణంలోని వైష్ణవి నర్సింగ్ హెూమ్ అత్యధిక వైద్య సౌకర్యాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పేద వర్గాలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు ఏవి సుబ్బారావు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రేపల్లె పట్టణంలో వైష్ణవి నర్సింగ్ హెూమ్‌లో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ ఏవి సుబ్బారావు చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వైద్యం ఖరీదై పోయింది. డబ్బున్న వారికే వైద్యం అన్నట్లు తయారైంది. నిరుపేదలకు అత్యంత తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందించాలనే సేవా దృక్పథంతో రెండున్నర దశాబ్దాల క్రితమే ఈ వైష్ణవి నర్సింగ్ హెూమ్ ప్రారంభించాం. కరోనా సృష్టిస్తున్న విలయం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే లక్షల మందిని పొట్టనపెట్టుకుంది. పిల్లలు, వృద్ధులపై దీని ప్రభావం తీవ్రంగా ఉందని వైద్యనిపుణులు చెబుతుండటంతో వారంతా హడలెత్తిపోయారు. కనీసం ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు కూడా భయపడారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మహమ్మారి బారిన పడకుండా ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బతికారు. కొన్నిచోట్ల వైద్యం చేసేందుకు డాక్టర్లు సైతం వెనకాడుతుండటం పరిస్థితిని తెలియజేసింది. ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ వైష్ణవి నర్సింగ్ హోమ్ పేదలకు వైద్యసేవలు అందించింది. కరోనాకు భయపడకుండా కష్టకాలంలో ప్రజల రోగాలను నయం చేస్తూ 'వైద్యో నారాయణో హరి' అనే సూక్తికి నిలువుటద్దంలా నిలిచారు. తమ వైద్యశాలలో ల్యాపరోస్కోపీ సర్జరీ అందుబాటులో ఉందని, దీని ద్వారా పొట్టలో కంతులు అండాశయంలో నీటి బుడగలు తొలగించేందుకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు, గ్యాస్ట్రోస్కోపి పరీక్షలను తాము అత్యంత తక్కువ ఖర్చుతో చేస్తున్నట్లు చెప్పారు. దూర ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లి డబ్బులు నష్టపోవద్దని సూచించారు. అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

గర్భిణీకి పరీక్షా సమయం

ప్రసూతి మరియు స్త్రీల వైద్యనిపుణులు డాక్టర్ లీలా కృష్ణకుమారి

ప్రజాశక్తి-రేపల్లె

గర్భధారణ అనగానే తల్లి మనసు పులకిస్తుంది. ఇంటిల్లిపాదీ ఆనంద డోలికల్లో తేలియాడుతుంది. అదే సమయంలో ఎన్నో సందేహాలూ పుట్టుకొస్తుంటాయి. ఒకప్పుడు ఇంట్లో పెద్దవాళ్లు ఉండేవారు. మానసికంగా భరోసా ఇస్తుండేవారు. ప్రస్తుత చిన్న కుటుంబాల కాలంలో అమ్మలు, బామ్మలు వెంట ఉండటం కరవవుతోంది. దీంతో ఏవేవో సంకోచాలు, అనుమానాలు మనసును పట్టి పీడిస్తుంటాయి. తొలిసారి గర్భం ధరించినవారికైతే మరీనూ. ఎప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లాలి? ఏయే పరీక్షలు చేయించుకోవాలి? ఇలాంటి అనుమానాలెన్నో కలవరం కలిగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో గర్భిణులకు అవసరమైన పరీక్షలపై ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఎం లీలా కృష్ణకుమారి సూచనలు.

ఫలదీకరణ, గర్భధారణ, కాన్పు సహజంగా జరిగే ప్రక్రియలే. అయితే ఇవి అందరికీ అంతే సవ్యంగా సాగుతాయని చెప్పలేం. గర్భం ధరించినప్పట్నుంచీ కాన్పు పూర్తయ్యే వరకూ ఎప్పుడైనా ఇబ్బందులు తలెత్తొచ్చు. తల్లికి రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు వస్తే బిడ్డ ఎదుగుదల మీద ప్రభావం చూపొచ్చు. పైకి అంతా బాగానే అనిపిస్తున్నా లోలోపల బిడ్డ శరీర నిర్మాణంలో లోపాలకు బీజం పడుతుండొచ్చు. వీటి విషయంలో అప్రమత్తత ఎంతైనా అవసరం. క్రమం తప్పకుండా డాక్టర్ను సంప్రదించటం, అవసరమైన పరీక్షలు చేయించుకోవటం తప్పనిసరి. వీటితో ఏవైనా సమస్యలు మొదలవుతుంటే ముందుగానే పట్టుకోవచ్చు. తగు జాగ్రత్తలతో పండంటి బిడ్డను కనొచ్చు.

ఆడవారు 18 ఏళ్లలోపు గర్భం ధరిస్తే గుర్రపువాతం, నెలలు నిండకముందే కాన్పవ్వటం వంటి సమస్యల ముప్పు ఎక్కువ. జనన మార్గం చిన్నగా ఉంటే కాన్పు కష్టం కావొచ్చు, సిజేరియన్ చేయాల్సి రావొచ్చు. ఇక 37 ఏళ్ల తర్వాత గర్భం ధరించినా కష్టమే. సాధారణంగా తల్లి గర్భంలో ఉన్నప్పుడే ఆడ పిల్లల్లో అండాలు ఏర్పడతాయి. ఆ తర్వాత వీటి సంఖ్య పెరగటమనేది ఉండదు. రజస్వల అయ్యాక రుతుక్రమం రూపంలో నెల నెలా అండాల సంఖ్య తగ్గుతూనే వస్తుంది. వయసు మీద పడుతున్నకొద్దీ అండాల వయసూ పెరుగుతూ వస్తుంది. మగవారికైతే ఈ సమస్య లేదు. వీర్యకణాలు రోజూ ఉత్పత్తి అవుతుంటాయి. వయసు మీద పడ్డా వీర్యకణాలు తాజాగానే ఉంటాయి. ఆడవారు ఆలస్యంగా.. అంటే 37 ఏళ్ల తర్వాత గర్భం ధరిస్తే వయసు మీరిన అండం, తాజా వీర్యం కలయికతో కొన్ని జన్యుపరమైన మార్పులు రావొచ్చు. పుట్టబోయే పిల్లలకు ఎదుగుదల లోపం (డౌన్ సింగ్రోమ్) వంటి జబ్బులు తలెత్తొచ్చు. కాబట్టి ఆడవాళ్లు 21 నుంచి 29 ఏళ్ల మధ్యలో గర్భం ధరించటం ఉత్తమం. ఈ సమయంలో అండాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఫలదీకరణ బాగా జరుగుతుంది. గర్భధారణ సమయంలో సమస్యలు తలెత్తే అవకాశం తక్కువ. అందువల్ల గర్భధారణకు సన్నద్ధం కావటానికి ముందే డాక్టర్ను కలిసి సలహా (ప్రికన్సెప్షన్ కౌన్సెలింగ్) తీసుకోవాలి. ఆరు వారాల ముందు నుంచే ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఆరంభించాలి. ఇవి పుట్టబోయే పిల్లల్లో నాడీ లోపాల వంటి అవకరాలు తలెత్తకుండా చూస్తాయి. కావాలంటే ఈ మాత్రలను 14 వారాల తర్వాత ఆపేయొచ్చు. అప్పటికి అవయవాలన్నీ తయారై ఉంటాయి.

10 రోజులు దాటగానే..

గర్భం ధరించినట్టు అనిపిస్తే మూడు నెలల వరకూ ఎవరికీ చెప్పకూడదని, డాక్టర్ దగ్గరికి వెళ్లకూడదని చాలామంది భావిస్తుంటారు. ఇది తప్పు. రుతుక్రమం సరిగా అయ్యేవారు సమయానికి నెలసరి రాకపోతే 10 రోజులు దాటగానే డాక్టర్ను కలవాలి. తొలి మూడు నెలల్లోనే గర్భస్థ శిశువులో అవయవాలు తయారవుతాయి. ఈ సమయంలో తగినంత ఫోలిక్ యాసిడ్ అందకపోతే బిడ్డకు అవకరాలు తలెత్తే ప్రమాదముంది. నెలసరి నిలిచాక 10వ రోజు నుంచే మూత్ర పరీక్షలో గర్భం ధరించిందీ లేనిదీ తెలిసిపోతుంది. గర్భం ధరించినప్పుడు శరీరంలో చాలా మార్పులు జరుగుతుంటాయి. వీటిల్లో ఒకటి హ్యూమన్ కోరియానిక్ గొనడోట్రోపిన్ (హెచ్సీజీ) విడుదల కావటం. ఇది కేవలం గర్భిణుల్లోనే ఉంటుంది. మూత్ర పరీక్ష ద్వారా దీన్ని గుర్తించొచ్చు. కొన్నిసార్లు మూత్రపరీక్షలో ఫలితం సరిగా రాకపోవచ్చు. గర్భం ధరించకపోయినా ధరించినట్టు, గర్భధారణ జరిగినా కానట్టు ఫలితం వెలువడొచ్చు. ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లో రక్త పరీక్ష (సీరం బీటా హెచ్సీజీ) ఉపయోగపడుతుంది. అవసరమైతే అల్ట్రాసౌండ్ స్కాన్ చేసి చూస్తారు. ఇందులో గర్భం ధరించిన విషయంతో పాటు పిండం గర్భసంచిలోనే ఉందా? బయట ఎక్కడైనా ఉందా? అనేదీ బయటపడుతుంది.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
రేపల్లె, బాపట్ల జిల్లా
అంకిత భావంతో ప్రజలకు
వైద్యసేవలందిస్తున్న
ప్రజల ఆరోగ్య పరిరక్షణకు
కృషిచేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో
డా॥ ఎస్. రమేష్, ఎం.బి.బి.ఎస్
వైద్యాధికారి, అర్బన్, పి.హెచ్.సి, రేపల్లె, బాపట్ల జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
MANASA
MEDICAL HOME
సాయి ప్రథమ చికిత్సా కేంద్రం
24/7
EMERGENCY SERVICES
డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యులకు,
ఇతర వైద్య సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు...
M.V. Ravibabu
B.A., R.M.P.
Battiprolu, Vellaturu, Cell: 9603 58 48 29

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
శ్రీ సాయి కంటి ఆసుపత్రి
మేకా వారి వీధి, 11వ వార్డు, సుమిత్ర నర్సింగ్ హోమ్ ప్రక్కన,
రేపల్లె, బాపట్ల జిల్లా
కంటి సమస్యలకు
అత్యుత్తమ చికిత్సను పొందండి
అన్నీ ఒకే చోట
30,000లకు పైగా
కంటి శస్త్ర చికిత్సలు
చేసిన అనుభవం
డా॥ బషీర్ అహ్మద్ మయూర్
ఎం.డి.డి.ఓ, కంటి వైద్యనిపుణులు
అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇన్సూరెన్సులపై
కంటి శస్త్ర చికిత్సలు చేయబడును

డాక్టర్స్‌డే
శుభాకాంక్షలతో
రేపల్లె పట్టణంలోని
డాక్టరు దేవుళ్ళందరికీ
నా హృదయపూర్వక
శుభాకాంక్షలు
తెలుపుతూ ....
గుత్తికొండ వెంకటేశ్వరరావు
మెడికల్ ప్రాక్టీషనర్
ఇసుకపల్లి సెంటర్,
రేపల్లె మండలం, బాపట్ల(జిల్లా)

PULSE
HOSPITALS
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
పల్స్ హాస్పటల్స్
రేపల్లె, బాపట్ల జిల్లా
డాక్టర్స్‌డే సందర్భంగా తోటి వైద్యులకు, సంభంధేతర సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు....
డా. రంగనాథ్ తన్నీరు
M.B.B.S., D.Ortho, D.N.B.,FRAS(Germany)
ఎముకలు, కీళ్ళు, వెన్నుపూస మరియు నరాల
వైద్య నిపుణులు ట్రామా & కీ హోల్ సర్జన్
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ (జర్మని)
డా. సహజ సింహాద్రి
M.B.B.S., MS., MBA(HA)
ప్రసూతి, స్త్రీలు మరియు సంతాన సాఫల్య వైద్య నిపుణలు
ఇన్‌ఫర్టిలిటి స్పెషలిస్ట్
EX కన్సల్‌టెంట్ కిమ్స్, హైదరాబాద్
EX కన్సల్‌టెంట్ అపోలో, హైదరాబాద్
LIC ఆఫీస్ ఎదురు, రేపల్లె - 522665, బాపట్ల జిల్లా,
ఫోన్ : 08648- 226226, 7032456553

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
R.K.
కంటి ఆసుపత్రి
రేపల్లె, బాపట్ల జిల్లా
డా.వేమూల శ్రీనివాసరావు M.B.B.S., M.S.(Opthal)
Follow in orbit & oculoplasty & Phaco Surgon
Professor of ophthalmology
డా.కె. సతీష్ ,DOA.,నేత్ర వైద్యనిపుణులు
బి.పి & షుగర్ ఉన్నవారికి అధునాతనమైన
ఫ్యాకోమిషన్‌తో కంటి ఆపరేషన్ చేయబడును.


డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...
ఆగస్టు నెలలో ప్రారంభం...
సంజీవిని ఎమర్జెన్సీ & స్పెషాలిటి హాస్పిటల్
బి.ఎస్.ఎన్.ఎల్. కార్యాలయం దగ్గర, రేపల్లె
ఎమర్జెన్సీ మెడిసిన్
జనరల్ సర్జరీ
జనరల్ మెడిసిన్
పిల్లల వైద్య విభాగం
డా॥ వసంతం వీరరాఘవయ్య
MBBS, DCH,
నిర్వాహకులు


డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...
సుస్మిత నర్సింగ్‌హోమ్
రేపల్లె, బాపట్ల జిల్లా
డాక్టర్స్‌డే సందర్భంగా
తోటి వైద్యులకు, ఇతర వైద్య విభాగాలో
సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ
హృదయపూర్వక శుభాకాంక్షలు...
ప్రసూతి మరియు స్త్రీల వైద్యనిపుణులు
24/7 EMERGENCY SERVICE
డా॥ యం.లీలా కృష్ణకుమారి
M.B.B.S., D.G.O.,

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అర్బన్ పిహెచ్‌సి డాక్టర్ సముద్రాల రమేష్

ప్రజాశక్తి-రేపల్లె

వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల మరియు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సముద్రాల రమేష్ తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటువ్యాధులకు కారణమవుతాయని పేర్కొన్నారు. దోమల బారిన పడకుండా దోమతెరలు వాడేలా ప్రజలకు వివరించాలన్నారు. వ్యాధులకు సంబంధించిన పోస్టర్లను ముద్రించి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి ఉపాధ్యాయులు పిల్లలకు వివరించాలన్నారు. సీజనల్ వ్యాధుల గురించి తీర ప్రాంతాల్లో మండలాల్లో ఎక్కువగా ప్రచారం చేయాలన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పటిష్టతకు ప్రత్యేక చర్యలు

వైద్యులు సయ్యద్ జరీనా పర్వీన్

ప్రజాశక్తి-వేమూరు

నియోజకవర్గ కేంద్రం వేమూరులో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పటిష్టతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యులు సయ్యద్ జరీనా ఫర్వీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రభుత్వం వేమూరులో నూతనంగా కోట్లాది రూపాయలు వెచ్చించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాలను నిర్మించడం అభినందనీయమన్నారు. కానీ ఈ ప్రాంగణంలో రెండు భవనాలు రెండు ప్రాంతాలలో ఉండటం వల్ల వైద్య చికిత్సలకు కొంత ఇబ్బందికరంగా మారిందన్నారు. రెండు భవనాలు ఒకే ప్రాంతంలో ఉంటే ఓపి చూడటం గానీ, చికిత్సలు అందించడం గానీ వేగవంతంగా జరుగుతాయని తెలిపారు. అలాకాకుండా రెండు చోట్ల ఉండటం వల్ల ఒక చోట ఓపి చూడటం మరోచోట చికిత్సలు అందించడం వల్ల కొంతమేర సిబ్బందికి ఇబ్బంది కలుగుతుందన్నారు. అయినప్పటికీ ఉన్న సిబ్బంది ప్రత్యేక వైద్యులతో రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్యశాలకు అవసరమైన అన్ని హంగులు ఇక్కడ ఉన్నాయని పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టి సిబ్బందిని కూడా అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ఇవే పివిపాలెంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణిగా పనిచేసిన అనుభవం ఉండటంతో వేమూరులో కూడా అస్తవ్యస్తంగా ఉన్న వైద్యశాల అవసరాలను ప్రత్యేక దష్టి సారించి మార్పులు చేర్పులు చేసి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ వైద్యశాలలో వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ మరియు స్పెషలిస్ట్ ఫర్ గైనకాలజిస్ట్‌గా ఉన్న జరీనా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ ఒక్కరూ సిహెచ్‌సిని వదిలి బయట దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు పొందే అవకాశం లేకుండా అన్ని చికిత్సలూ ఇక్కడే జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న వేమూరు వైద్యశాలను నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్యశాలలో సుమారు పది మంది వరకు స్పెషలిస్టులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు.

అప్పుడే పుట్టిన శిశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రజాశక్తి-రేపల్లె

డాక్టర్ వసంతం వీరరాఘవయ్య

మీ ఇంట్లోకి కొత్తగా పసిబిడ్డ వచ్చినందుకు శుభాకాంక్షలు! ప్రతీ తల్లిదండ్రుల జీవితంలో శిశువు తమ ఇంట్లోకి, జీవితంలోకి అడుగు పెట్టడం అత్యంత సంతోషకరమైన సందర్భాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. కానీ నవజాత శిశువు సంరక్షణ చూసుకోవడం కూడా సవాలే.. నవజాత శిశువు బాగోగులు చూసుకోవడం ఉత్తేజకరంగా ఉంటుంది. కానీ అంతే కష్టంగా కూడా ఉంటుంది. కానీ మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్ని బేసిక్ టిప్స్, గైడెన్స్‌తో ఎవరైనా తమ పసిబిడ్డ సంరక్షణను నమ్మకంగా చూసుకోవచ్చు. ఈ బ్లాగ్‌లో నవజాత శిశువు సంరక్షణ కోసం గుర్తుంచుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన టిప్స్ విఎన్ఎం పిల్లల వైద్యశాల నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య వివరించారు.

1. శిశువును శుభ్రంగా, పొడిగా ఉంచడం

న్యాపీ ర్యాష్, చర్మానికి చికాకును నివారించడం కోసం బేబీ చర్మాన్ని శుభ్రంగా, పొడిగా ఉంచడం చాలా ముఖ్యం. న్యాపీ మార్చే ప్రతీసారి.. అన్‌సెంటెడ్ అంటే సువాసన లేని బేబీ వెట్ వైప్స్‌తో డైపర్ ఏరియాలో క్లీన్ చేయాలి. అవసరమైతే క్రీమ్ అప్లై చేయాలి. చాలామంది తల్లిదండ్రులకు క్లాత్ డైపర్స్ లేదా డిస్పోజబుల్ డైపర్స్ గొప్ప ఆప్షన్‌గా ఉంటాయి. కానీ శిశువుకు చికాకు కలగకుండా ఉండేందుకు తప్పనిసరిగా లైనర్‌ను ఉపయోగించాలి.

2. బంధం పెంచుకోవడం..

శిశువు అభివృద్ధిలో బంధాన్ని పెంచుకోవడం కూడా కీలకమే. పసిబిడ్డను కౌగిలించుకోవడం, మాట్లాడటం, ఆడుకోవడం లాంటి వాటితో బంధాన్ని బలపర్చుకోవచ్చు. అంతేకాదు వారి అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం కూడా ముఖ్యమే. వాళ్లు ఆకలితో ఉన్నా, న్యాపీ మార్చాలన్నా, వీలైనంత త్వరగా స్పందించాలి.

3. నిద్ర

నవజాత శిశువులు ఎక్కువగా నిద్రపోతారు. అయితే వారి స్లీప్ ప్యాటర్న్‌ని గుర్తించడం, అంచనా వేయడం చాలా కష్టం. వారికి ఎప్పుడు నిద్రపోవాలని పిస్తే అప్పుడు నిద్రపోనివ్వాలి. కొన్ని గంటలకు ఓ సారి నిద్రలేపి పాలు ఇవ్వాలి. బెడ్ టైమ్ రొటీన్ అల వాటు చేయడం ద్వారా శిశువులకు, వారి తల్లిదండ్రు లకు రాత్రి వేళలో మంచి నిద్రకు తోడ్పడుతుంది.

4. ఫీడింగ్

కొత్తగా తల్లైనవారు తల్లి పాలు ఇస్తున్నా లేదా బాటిల్ ఫీడింగ్ చేస్తున్నా ఒక విషయం గుర్తుంచుకోవాలి. శిశువు ఆకలితో ఉన్నప్పుడు ఫీడింగ్ ఇవ్వాలి. మొదట్లో ప్రతి 2 గంటలకు ఓసారి ఫీడింగ్ ఇవ్వాల్సి వస్తుంది. పెరుగుతున్న కొద్దీ కాస్త తక్కువసార్లు ఫీడింగ్ అవసరం అవుతుంది. అప్పుడు రాత్రి సమయంలో ఎక్కువ గంటలు నిద్ర పోతుంటారు.

5. వ్యాధి నిరోధక టీకాలు

నవజాత శిశువుల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సి వస్తుంది. పలురకాల వ్యాధుల నుంచి కాపాడాల్సి ఉంటుంది. అందుకే వారికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం చాలా ముఖ్యం. యూఎస్‌లోని శిశువులకు హెపటైటిస్ బి, రొటావైరస్, డిఫ్తీరియా, టెటానస్, పెర్టస్సిస్ (కోరింత దగ్గు నివారణ) వ్యాక్సిన్లతో పాటు ఇతర అనారోగ్యాల బారిన పడకుండా టీకాలు ఇస్తుంటారు.

6. భద్రత

పిల్లలు ఆసక్తిగా, అన్వేషించడానికి ఉత్సాహంతో ఉంటారు. కానీ వారికి ఏది సురక్షితమో, ఏది కాదో తెలుసుకోవడం కష్టం. అందుకే ప్రమాదాలను నివారించడానికి బేబీ ప్రూఫ్ హోమ్ సిద్ధం చేయాలి. పవర్ సప్లై బోర్డులను కవర్ చేయాలి. మెట్లు ఉంటే కింద, పైన గేట్లు ఉండటం తప్పనిసరి. అన్ని డ్రాయర్స్, కేబినెట్స్ సురక్షితంగా మూసెయ్యాలి.

ప్రమాద సంకేతాలను గుర్తించి స్పందించడం

తల్లిదండ్రులు శిశువులు ఇచ్చే కొన్ని ప్రమాదకరమైన సంకేతాలను విస్మరించకూడదు. వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రమాదకరమైన సంకేతాల్లో వేగంగా శ్వాస తీసుకోవడం, పెదవులు లేదా వేళ్లు నీలి రంగులోకి మారడం, నిద్ర లేవడానికి ఇబ్బంది ఎదుర్కోవడం, ఫీడింగ్ సరిగ్గా తీసుకోకపోవడం లాంటివి ఉంటాయి. ఒకవేళ తల్లిదండ్రులు ఇలాంటి సంకేతాలను గుర్తించినట్లైతే శిశువును వెంటనే డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలి. ఇవి కొత్తగా తల్లైనవారు వారి నవజాత శిశువు సంరక్షణ కోసం గుర్తుంచుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన టిప్స్. తల్లిదండ్రులకు ఏదైనా అంశంపై స్పష్టత లేనట్లైతే వైద్యసాయం తీసుకోవడానికి ఎట్టిపరిస్థితుల్లో వెనుకడుగు వేయకూడదు. ప్రతి తల్లి నవజాత శిశువు సంరక్షణ కోసం తీసుకోవాల్సిన సంరక్షణ చర్యల గురించి తెలుసుకోవడం అవసరం.

కీళ్ల మార్పిడితో కొత్త జీవితం..

డాక్టర్ ఎన్ఎన్.రాజేంద్రప్రసాద్,
(ఆర్థో అండ్ ఆక్సిడెంట్ కేర్)
మదర్ థెరిస్సా వైద్యశాల, రేపల్లె

ప్రజాశక్తి-రేపల్లె

శరీర అవయవాల కదలికలకు కీళ్ల ఆరోగ్యమే కీలకం. కానీ, మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ఆర్థరైటిస్ వంటి కారణాల వల్ల కీళ్లనొప్పులతో బాధపడుతున్న వారి సంఖ్య ఇటీవల క్రమేణా పెరుగుతున్నది. దీంతో చిన్న చిన్న పనులు చేసుకోవడంలోనూ శరీరం సహకరించని పరిస్థితి దాపురిస్తున్నది. తీవ్రమైన కీళ్లనొప్పులతో శారీరకంగా, మానసికంగా అంతులేని బాధ అనుభవించాల్సిన దుస్థితి నెలకొంటున్నది. అయితే, వైద్య శాస్త్ర రంగం అభివృద్ధి కారణంగా ఇప్పుడు కీళ్లు దెబ్బతిన్న వాళ్లు తమ జీవనయాత్రలో రాజీపడాల్సిన అవసరం ఎంతమాత్రమూ లేదనీ డాక్టర్ ఎన్ఎన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కీలు మార్పిడి చేయించుకుని సాధారణ జీవితం గడిపేయవచ్చు. కీళ్లనొప్పులతో బాధపడుతూ మందులతో సరిపెట్టుకునే వాళ్లతో పోలిస్తే, కీలు మార్పిడి చేయించుకున్న వాళ్లు 90 శాతం మెరుగైన జీవితం గడుపుతున్నట్లు చెప్పారు.

అత్యంత అధునాతనమైన పద్ధతి ద్వారా కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సను తక్కువ ఖర్చుతో డెల్టా ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని రేపల్లె మదర్ థెరిస్సా ఆసుపత్రి డాక్టర్ ఎన్ఎన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. తమ ఆస్పత్రిలో కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కీళ్లు, మోకాలి చిప్పల అరుగుదల గురించి అధైర్యపడాల్సిన పనిలేదని, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స చేయాలంటే హైదరాబాద్, విజయవాడ వంటి నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అదే తరహాలో అంతకుమించిన సాంకేతిక పరిజ్ఞానంతో రేపల్లెలోనే మదర్ థెరిస్సా వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. కీళ్లమార్పిడి శస్త్రచికిత్స కోసం కార్పొరేట్ ఆసుపత్రికి వెళితే రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని, తమ ఆస్పత్రిలో రూ.90 వేలతోనే శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు. ఎముకలు కీళ్లకు సంబంధించిన వైద్యంలో ఏడు దశాబ్దాల నుంచి నూటికి నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నామని ఆయన తెలిపారు. కీళ్లు, మోకాళ్లలో ఇబ్బందులు ఎదురైతే ఒకటికి రెండుసార్లు ఎక్స్‌కే తీయించి అవసరమైతేనే ఆపరేషన్‌కు వెళ్లాలని సూచించారు.

రోగనిరోధక శక్తిని పెంచుకోండిలా..

మనం రోజూ తీసుకునే ఆహార పదార్థాల్లో రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాలేంటి? వాటి ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

వెల్లుల్లి : వెల్లుల్లి అనేక యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలో ఏర్పడే పుండ్లు, క్యాన్సర్‌కు కారణమయ్యే కణాలను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

పెరుగు : రోజూ కప్పు పెరుగు తింటే జబ్బులతో పోరాడేందుకు రోగనిరోధకశక్తిని ప్రేరేపిస్తుందని తాజా అధ్యయనాల్లో వెల్లడైంది.



డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
శ్రీ మాల్యాద్రి
చెవి, ముక్కు, గొంతు హాస్పటల్
డా.డి.రవీంద్ర
M.B.B.S., D.L.O., D.N.B.(ENT)
SRI MALYADRI ENT HOPSITAL
చెవి, ముక్కు, గొంతు మరియు ఎండోస్కోపి శస్త్రచికిత్స నిపుణులు
శాంతి థియేటర్ రోడ్, టీవియస్ షోరూం ఎదురు,
చీరాల , 91770 37009
Specialist in :
MICRO EAR SURGERIES, HEARING PROBLEMS
MICRO DEBRIDER NOSE SURGERIES
TONSILS, ADENOIDS,VOICE PROBLEMS
THYROID,NECK PROBLEMS
మా హాస్పటల్ నందు అందించు వైద్యసేవలు
చెవినొప్పి, చెవిలో చీముకారుట, చెవి వినపడక పోవటం
ముక్కులో కండలు (POLYPS), ముక్కు వంకర.
సైనసైటిస్, తలనొప్పి, అలర్జీ.
గొంతునొప్పి, గొంతులో గడ్డలు.
గురక, స్వరపేటిక మీద గడ్డలు.
చెవి, ముక్కులో ఇరుక్కున్న వస్తువులు,
ఎముకలు, నాణేలు, కీటకాలు, చేపముల్లులు తీయబడును.
అత్యాధునికమైన పరికరముల ద్వారా చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిర్ధారణ, ఆపరేషన్స్ చేయబడును

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ఆదిత్య మెడికల్స్
బెస్తపాలెం - చీరాల
సేవకు ప్రతిరూపం .. వైద్యులు .... పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి.
ఎంతోమంది పేదలకు వైద్యం అందిస్తూ ...
ప్రాణాలను సైతం పణంగా పెట్టి రోగులకు ప్రాణవాయువు అందిస్తున్న
ఎంతోమంది వైద్యులకు నా హృదయపూర్వక డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ...

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...
లత హాస్పిటల్
HEALTHY MOMS , HAPPY BABIES
విషాల్ మార్ట్ దగ్గర, సిపాయిపేట, చీరాల
Ph: 08594 - 222288 Cell: 8686841425
Cell : 9182898892, 8374507454
24/7 Service
Managing Director
డా॥ జి. రాజ్ కుమార్
MD.Pediatrics
చిన్న పిల్లల వైద్య నిపుణులు
డా॥ తులసీరామ్
M.B.B.S., M.D. Genaral Medicine
Genaral Physician
షుగర్ వ్యాధి మరియు విష జ్వరాల వైద్య నిపుణులు
అన్ని రకముల చిన్న పిల్లల వ్యాధుల చూడబడును.
జ్వరం
జలుబు
దగ్గు
ఆయాసం
వాంతులు
విరోచనాలు
పచ్చ కామెర్లు
టైఫాయిడ్
మలేరియా
డెంగ్యూ
ఫిట్స్
రక్త హీనత
రక్త సంబంధిత వ్యాధులు
పురిటి పిల్లల, నెలలోపు పిల్లలు
పాలు (అరగపోవుట)
ఊపిరితిత్తులు వ్యాధులు
బరువు ఎదుగుదల లోపాలు
చదువులో ఏకాగ్రత చూపకపోవడం
చిన్నపిల్లలలో షుగర్
పుట్టకతో వచ్చే వ్యాధులకు అత్యాధునిక చికిత్సలు
నెల తక్కువ, బరువు తక్కువ పుట్టిన పిల్లలకు చికిత్స
పుట్టినప్పుడు ఏడవని శిశువుకు ప్రత్యేక చికిత్సలు
పుట్టిన పిల్లలకు ఫిట్స్ చికిత్సలు
చూడబడు వ్యాధులు మరియు ఆపరేషన్లు
కాన్పులు
పిల్లల రెక్టమీలు
ట్యూబెక్టమీ
పి.సి. ఓ.డి. ఓవేరియన్ సిస్ట్
ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలు
ఐ.యు.ఐ.
ఐ.సి.ఎస్.ఐ.
గర్భసంచి ఆపరేషన్లు
ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలు
కడుపులో కణితిలు
అన్ని రకముల శస్త్ర చికిత్సలు చేయబడును.
ల్యాప్రో స్కోపి ద్వారా అన్ని సర్జరీలు చేయబడును.
24 గం॥లు అన్ని ఎమర్జెన్సీ కేసులు చూడబడును.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
సామాజిక ఆరోగ్య కేంద్రం - వేమూరు
వేమూరు మండలం, బాపట్ల జిల్లా
విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ...
పేద ప్రజలందరికీ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను
నిరంతరం అందిస్తున్న వైద్యులందరికీ మరియు
ఇతర సిబ్బందికి జాతీయ వైద్యుల దినోత్సవం
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
డా॥ జరీనా పర్వీన్ సయ్యద్
ఎం.బి.బి.ఎస్. డి.జి.ఓ., ఎఫ్.ఆర్.ఎం.
(సివిల్ అసిస్టెంట్ సర్జన్, గైనకాలజీ స్పెషలిస్ట్)
సూపరింటెండెంట్, సామాజిక ఆరోగ్య కేంద్రం, వేమూరు
మరియు సి.హెచ్.సి. లోని ఇతర వైద్యులు & సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
GVR అల్ట్రాకేర్
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
EMERGENCY 24 HOUR SERVICE
డా॥ ప్రదీప్ రతన్ పల్లె
MBBS., CC in Diabetology
Experienced in Emergency
And Critical Care
డా॥ బండ్లమూడి పేరయ్య చౌదరి
M.D., D.M. Cardiology
పల్లె సాధన గ్రేస్
జివిఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,
చీరాల
డా॥ అనురూప్ కోట
M.D., D.M., Neurology
డా॥ యన్. వెంకట రమణ
MS. GENERAL SURGERY
డా॥ యమ్. షైనీ ప్రియాంక
MD DVL, (DERMATOLOGY)
డా॥ పోలాని యశస్విని
BPT, CONSULTANT PHYSIOTHERAPIST
జనరల్, ఎమర్జెన్సీ కేసులు చూడబడును
వెంటిలేటర్ & డి.ఎక్స్-రే సదుపాయం
అందుబాటులో, ల్యాబ్, మెడికల్ షాపు
అంబులెన్స్ సౌకర్యం కలదు
77679 56789
79930 41789
GVR హాస్పిటల్
GVR HOSPITAL
మసీదు సెంటర్, చర్చి కాంపౌండ్ రోడ్, చీరాల.